www.aakshitha.com

People's voice

# ఆక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

శనివారం 10, మే 2025 | సంపుటి : 15 | సంచిక : 194 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews | akshithatelugudaily







## డిఫెన్స్ ఫండ్‌కు నెల

# జీతం విరాళం

●సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం

●ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం

పాకిస్తాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు.



వివరాలు 2లో..

## అన్నింటినీ సమర్థంగా

# తిప్పికొట్టాం

●ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు

●సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు

●గురుద్వారాలపైనా దాడులకు యత్నం

●పాక్‌కు కోలుకోలేని నష్టం కలిగించాం

●భారతరక్షణ శాఖ వెల్లడి

●అధికారులతో అమిత్ షా చర్చలు

2లో



భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది.



## హైదరాబాద్ వేదికగా

# అతివల అందాల పోటీలు

●నేడు గచ్చీబౌలి స్టేడియంలో ప్రారంభం

●తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట

●ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు

●రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన

●ఇప్పటికే నగరానికి చేరుకున్న సుందరీమణులు

●మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

వివరాలు 4లో..

## శంషాబాద్ విమానాశ్రయానికి బెరింపులు

తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయం లో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్- పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు.



## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

వివరాలు 2లో..

ఖమ్మం పర్యటనలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## అవసరమైతే

# నేను వెళ్తా

●యుద్ధంలో నా సేవలు అందిస్తా

●మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

వార్త 2లో






# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

●త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

●గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా

●తక్షణ చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ

వార్త 2లో



# భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు

## త్రివిధ దళాలతో ప్రధాని భేటీ

## గుజరాత్‌లో చర్యలపై సిఎంతో ఆరా

## తక్షణ చర్యలకు సిఎస్‌లకు హోంశాఖ లేఖ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన క్రమంలో తాజా పరిణామాలను సమీక్షించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం త్రివిధ దళాధిపతులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. డ్రోన్లు, క్షిపణులతో పాకిస్థాన్ దాడులకు తెగబడటం.. భారత్ సైతం వాటిని దీటుగా తిప్పికొట్టిన తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో సీడీఎస్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా పాల్గొన్నారు. అంతకుముందు కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో, విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత ముదురుతున్నాయి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోన్న పాక్.. ఇప్పుడు మనపై రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నిస్తోంది. వీటిని భారత బలగాలు సమర్థంగా తిప్పికొడుతున్నాయి. ఈ పరిణామాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. తాజాగా ఆయన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ భద్రతా సన్నద్ధతపై ప్రధాని ఆరాతీసి ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భద్రతాపరంగా సున్నిత ప్రాంతాలైన కచ్, బనస్కంతా, పటాన్, జామ్‌నగర్‌లో పౌరుల భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి అడిగారు. ఇవన్నీ పాక్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాలు. ప్రస్తుతం శత్రు దేశం నుంచి దాడుల ముప్పు పొంచి ఉన్న వేళ.. సరిహద్దు జిల్లాల్లో యంత్రాంగం అప్రమత్తమైంది. ఎప్పటికప్పుడు అధికారులు ప్రజలకు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు, ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్రం కీలక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే రక్షణశాఖ ఉన్నత స్థాయి భేటీ నిర్వహించగా.. ఆర్థిక, హోం, ఆరోగ్య శాఖల్లోనూ వరుస సమావేశాలు జరుగుతున్నాయి. తమ మంత్రివర్గంలోని ఉన్నతాధికారులతో ఆయా కేంద్రమంత్రులు భేటీ అయ్యారు. సరిహద్దు రాష్ట్రాల్లో పరిస్థితులు, ఆర్థికపరంగా సన్నద్ధత, ఆరోగ్య సేవల అందుబాటు- తదితర అంశాలపై చర్చించారు. పాకిస్తాన్ తో యుద్ధ వాతావరణం నేపథ్యంలో కేంద్ర హోం శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా అన్ని రాష్ట్రాల సీఎస్‌లకు లేఖలు రాసింది. 1968 సివిల్ డిఫెన్స్ చట్టంలోని రూల్ 11 వినియోగించుకోవాలని ఆ లేఖలో తెలిపింది. అయితే, రూల్ 11 ప్రకారం సైరన్ వంటి అత్యవసర పరికరాలు కొనేందుకు పూర్తి అధికారం ఇస్తున్నట్లు- ప్రకటించింది. ఇక, అవసరమైతే అత్యవసర అధికారాలు ఉపయోగించుకోవాలని కేంద్ర హోంశాఖ వెల్లడించింది. అయితే, భారత్ లోని సరిహద్దు నగరాల్లో పాకిస్తాన్ దాడి చేస్తుందనే ముందస్తు సమాచారంతో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఉన్న నగరాల్లో భద్రతాను పటిష్టం చేశారు. ఇక, ప్రజలను అలర్ట్ చేయడానికి సైరన్ లను ఉపయోగిస్తుంది భద్రతా దళాలు. ఇందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వాలు అలర్ట్ గా ఉండి పౌరుల భద్రతకు పూర్తి స్థాయిలో కట్టు-బడి ఉండాలని సూచనలు చేసింది.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

## జిల్లాకు ముగ్గురు మంత్రుల ఉన్నా శూన్యం

## ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన

## స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం

## ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేకపోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ- చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీ-ఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ- సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ-



లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు-న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు-కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ- చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.



# డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

## సిఎం రేవంత్ రెడ్డి, భట్టి నిర్ణయం

## ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది. మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు. ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదన్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎటు-వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం

## ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు

## సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు

## గురుద్వారాలపైనా దాడులకు యత్నం

## పాక్‌కు కోలుకోలేని నష్టం కలిగించాం

## భారతరక్షణ శాఖ వెల్లడి

## అధికారులతో అమిత్ షా చర్చలు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యోమికా సింగ్ తెలిపారు. ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమనాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు- ఘటనలు చోటు-చేసుకుంటు-న్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టు-పెట్టినట్లు- ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

# అవసరమైతే నేను వెళ్తా

## యుద్ధంలో నా సేవలు అందిస్తా

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక- వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫేల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫేల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

# భారత జవాన్లకు మద్దతుగా వారి క్షేమం కోరుతూ రాష్ట్రం లోని అన్ని దేవాలయాల్లో పూజలు మంత్రి కొండా సురేఖ ఆదేశాలు

## ఆపరేషన్ సిందూర్ -2 విజయవంతానికి భారతీయులందరు ఒక్కటిగా మద్దతు తెలుపుదాం



వరంగల్, అక్షిత బ్యూరో:

మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేత లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ - టార్గెట్ విజయవంతం అయ్యేందుకు మంత్రి కొండా సురేఖ దేవాదాయ శాఖకి కీలక ఆదేశాలు జారి చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి కొండా సురేఖ ఆదేశాలు ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి మనమంతా అండగా నిలవాల్సిన సందర్భంపాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన "ఆపరేషన్ సిందూర్" రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని.కోట్లి వద్ద గుల్పూర్ ప్రాంతంలో ఉన్న లష్కరే తోయిబా నియంత్రణ కేంద్రాన్ని పూర్తిగా నాశనం చేసిన ఇండియన్ ఆర్మీ.ఉగ్ర స్థావరాన్ని లక్ష్యంగా చేసుకుని సూటిగా ప్రయోగించిన అత్యాధునిక ఆయుధాలు.దాడి దృశ్యాలను అధికారికంగా విడుదల చేసిన భారత భద్రతా సంస్థలు. ఉగ్రవాదంపై నిర్దాక్షిణ్యంగా పోరాటం కొనసాగుతుందని హెచ్చరించిన భారత ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమ%శీ% కోరి మనమంతా పూజలు చేయడం సందర్భోచితమని.తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదని ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందని తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా... ఎక్కడ ఉన్నా కఠినంగా వ్యవహరించాలి.మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్ లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఆపరేషన్ అందరూ స్వాగతిస్తున్నమని. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా, ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్ననని.పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేం, వారి త్యాగం శాశ్వతం. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటమని'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ తలెత్తి నిలిచింది. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనలని ప్రపంచం నిలబెట్టింది.ఇది కేవలం ప్రతిస్పందన కాదు, ఒక ప్రతి సమాధానం అయితే, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకోవాలి. ఎందుకంటే, ఇది దేశానికి సంబంధించిన విషయం.ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎటువంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదు. చేయదు కూడా. మేము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నాం. రానున్న రోజుల్లో కూడా ఉంటాం. అందుకే ఈరోజు మా రాష్ట్రంలోని ప్రతి గుడిలో... దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు.

# అత్యధిక సార్లు రక్తదానం చేసిన కానిస్టేబుళ్ళను అభినందించిన సీపీ



వరంగల్, అక్షిత బ్యూరో:

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆర్మూర్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కన్నె రాజు అలియాస్ స్విమ్మర్ రాజు, కెయుసి కానిస్టేబుల్ రవీందర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం అభినందించారు. వరల్డ్ రెడ్ క్రాస్ దినోత్సవం పురస్కరించుకొని సుబేదారిలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో ఏర్పాటు చేసిన రక్త దాన కార్యక్రమంలో కానిస్టేబుల్ కన్నేరాజు 37వ సారి స్వచ్ఛందంగా రక్తదానం చేయగా, కానిస్టేబుల్ రవీందర్ 18 సార్లు రక్త దానం చేసినట్లుగా రెడ్ క్రాస్ సంస్థ కార్యవర్గ ప్రతినిధులు ముఖ్య అతిథి వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకరావడంతో కన్నె రాజు, రవీందర్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించడంతో పాటు ఇరువురు కానిస్టేబుళ్లకు సర్టిఫికెట్లను అందజేశారు. రాజు, రవీందర్ లను స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని. ముఖ్యంగా ఏప్రిల్, మే మాసల్లో రక్త నిధుల్లో రక్తం కొరత ఏర్పడుతుందని. కావున కొరతను ఆదిగమించేందుకు యువత రక్త దానం చేసేందుకు ముందుకు రావాలని సీపీ సూచించారు.

# పాక్ సరిహద్దు జమ్మూ కాశ్మీర్‌లో గిరిజన బిడ్డ జవాన్ మురళీ నాయక్ వీరమరణం

-డా. పీటర్ నాయక్ లకావత్ దిగ్భ్రాంతి

ఖమ్మం /అక్షిత బ్యూరో :



సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితండాకు చెందిన మురళీ నాయక్ బాల్యంలోనే దేశభక్తిని సొంతం చేసుకుని భారత సైన్యంలో చేరి దేశానికి సేవలందించారు.దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్ త్యాగం గిరిజన సమాజానికి చిరస్మరణీయంగా నిలుస్తుంది. దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన గిరిజన జవాన్ మురళీ నాయక్ వీరమరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తూ డా. పీటర్ నాయక్ లకావత్ ఒక హృదయవిదారకమైన సందేశాన్ని విడుదల చేశారు. పాక్ బలగాలు జరిపిన నిర్వీర్యమైన కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్‌లో భారత జవాన్‌గా సేవలందిస్తున్న మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన విషయం ప్రతి భారతీయుడి హృదయాన్ని తాకింది.దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేయడం యావత్ లంబాడా గిరిజన సమాజం గర్వకారణంగా భావిస్తుందని పీటర్ నాయక్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు అంతర్జాతీయ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా. పీటర్ నాయక్ లకావత్ మీడియాకు తెలిపారు.ఈ విషాదకరమైన సంఘటన అతని కుటుంబాన్ని గ్రామాన్ని గిరిజన సమాజాన్ని తీవ్రంగా కలచివేసిందని డా. పీటర్ నాయక్ పేర్కొన్నారు.మురళీ నాయక్ అంత్యక్రియలు అధికారిక గౌరవాలతో జరగాలి. ఆయన కుటుంబానికి తగిన ఆర్థిక మానసిక సహాయం అందించాలన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన చెక్కులను పంపిణి చేసిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆసరాగా నిలుస్తోందని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం.రెడ్ హౌస్ లో రూ. 19.00 లక్షల విలువైన 36 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం హయాంలో ఆరోగ్య శ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచడమేగాక, ఎల్ ఓ సి లను పెద్ద సంఖ్యలో మంజూరు చేసి పేదలకు ఉపయోగపడే విధంగాచొరవచూపించామన్నారు.ఇప్పటివరకు సూర్యాపేట



నియోజకవర్గంలో మా ద్వారా రూ. 70 లక్షలకు పైగా ఎల్ ఓ సి లను సహాయ నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ చివె%శీ%ల్ల మండల పార్టీ అధ్యక్షుడు వీరన్న నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుకర్ రెడ్డి,ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఏజెగైల్ కుటుంబానికి బియ్యం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ వరంగల్ క్రాస్ రోడ్(లేప్రసి కాలనీ) నందు ఇటీవల అనారోగ్యానికి (పాంక్రియాటిక్ డిసీజ్) గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి యోబ్ నవీన్ యేసు బాబ పాల్గొన్నారు.

# రవి యాదవ్ ఆధ్వర్యంలో కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శేరిలింగంపల్లి మసీద్ బండ లో తెలంగాణ సాధనకోసం ప్రాణాలర్పించిన శేరిలింగంపల్లి తెలంగాణ ఉద్యమ రాజకీయ గురువు, తెలంగాణ యోధుడు కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి సందర్భంగా ఈ రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్మారక కార్యక్రమాలు నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జీహెచ్ఎంసి కార్మికులకు పండ్లు పంపిణీ చేసి వారిని సత్కరించారు. తెలంగాణ సాధనలో శంకర్ గౌడ్ త్యాగాలను స్మరించుకున్నారు. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ శంకర్ గౌడ్ తెలంగాణ కోసం చేసిన త్యాగాలు మన తరాల వారికి ప్రేరణ శేరిలింగంపల్లి అభివృద్ధికి అతను చేసిన కృషిని మరువలేము. ఈ రోజు మన కర్తవ్యం అతని స్వప్నాలను నిజం చేయడమే. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే ఎన్ రాములు, కొండగల్ శ్రీనివాస్ గౌడ్, గంగాధర్ గౌడ్, డాక్టర్ రవికుమార్, స్వామినాథ్, ప్రభాకర్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్ యాదవ్, సురేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# ఫాసిజంపై అరుణ సైన్యం సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాదం పై పోరాడాలి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సూర్యాపేటమితవాద శక్తులు విజృంభిస్తున్న ఈ తరుణంలో ఫాసిజంపై అరుణ సైన్యము విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగాపోరాడాలనిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిడబ్ల్యుసి గోదాం లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఫాసిజంపై ఎర్రసైన్యం విజయ%శీ% సాధించిన 80వ వార్షికోత్సవసభలోఆయనముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రెండో ప్రపంచయుద్ధంలోహిట్లర్నాయకత్వంలోని జర్మనీ ఇటలీ జపాన్ దుష్టశక్తులు ఏకమై ప్రపంచాన్ని తమ పాద ప్రాంతం చేసుకోవడం కోసం 1939లో రెండవ ప్రపంచ యుద్ధాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ యుద్ధంలో అనేక దేశాలను జర్మనీ ఫాసిస్టు సైన్యాలుఆక్రమించుకున్నప్పటికీ ఆఖరికి బ్రిటన్ కూడా ఆక్రమించుకునే క్రమంలో సోవియట్ రష్యాపై జర్మనీ ఫాసిస్ట్ సైన్యాలు దాడి చేసిన అని ఆ సైన్యాలను విజయవంతంగా ఎదుర్కొని రెండో ప్రపంచ యుద్ధంలో ఎర్రసైన్యం విజేతగానిలిచిందని అన్నారు. ఈ యుద్ధంలో సోవియట్ రష్యాకు చెందిన రెండు కోట్ల మంది పౌరులు వీరోచితంగా పోరాడి మరణించారనిఅన్నారు.అందులో కమ్యూనిస్టు పార్టీ సభ్యులు 30 లక్షల మంది ఉన్నారని అన్నారు. ఎర్రసైన్యం దాటికి బెదిరిపోయిన హిట్లర్ తన రాజ భవనంలో ఉరివేసుకొని చనిపోయినాడని అన్నారు. రెండో ప్రపంచ యుద్ధం ముగింపుగా జర్మనీ దేశము బెర్లిన్ నగరంలోని రిచ్ స్టాగ్ పార్లమెంట్ భవనం పై 1945 మే 9 వ తారీఖునఎర్రజెండాను ఎత్తి రెండవ ప్రపంచయుద్ధానికి ముగింపు పలికినట్లుచెప్పారు. రెండో ప్రపంచ యుద్ధంలో సోవియట్ రష్యా ఎర్రసైన్యాలు విజయ దుందుభిని చూసి ప్రపంచ ప్రజానీకము ప్రధానంగా తూర్పుయూరఫ్ లోనే 15 దేశాలు సోషలిస్టు దేశాలుగా అవతరించాయని అన్నారు.వలస దేశాలుగా ఉన్న అనేక దేశాలు వలస పాలన నుండి విముక్తి చెందాయన్నారు . ఆ స్ఫూర్తితోనే భారతదేశంలో అనేక ప్రాంతాలలో ప్రజా ఉద్యమాలు ఊపు అందుకున్నాయని అందులో ముఖ్యమైంది ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని అన్నారు. ప్రజలు అనేక పోరాటాలతో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం,హక్కుల్ని సాధించుకోగా నేడు ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తులు విజృంభించి ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి వేస్తున్నాయని అన్నారు. నేడు దేశంలో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు రాజ్యాంగం కల్పించిన అనేక హక్కుల్ని కాలరాస్తూ అప్రజాస్వామిక ఫాసిస్ట్ నియంతృత్వాన్ని అమలుజయపూనుకుంటున్నాదని అన్నారు. నేడు దేశంలో వ్యవసాయ రంగము తీవ్ర సంక్షోభంలో ఉండగా రైతులను సంక్షోభం నుంచి బయట పడేయడానికి బదులు వ్యవసాయాన్ని రైతులను కార్పొరేట్ దళారీ వ్యాపారస్తులకుదోచుకోవడానికిఅనుగుణంగాచట్టాలనుమార్పు చేస్తున్నాడని విమర్శించారు. రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలను కాపాడుకోవడం కోసం కేంద్రంలోని మతోన్మాద బిజెపి కార్పొరేట్ అనుకూల ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టాలని కోరారు. ప్రపంచంలో అనేక మార్పులు జరుగుతున్నాయని కొన్ని దేశాలలో మితవాద శక్తులను ఓడించి వామపక్ష ప్రగతిశీల శక్తులు అధికారంలోకి వస్తున్నాయని మన పొరుగునే ఉన్న శ్రీలంక మరియు నేపాల్ దేశాలలో కమ్యూనిస్టు వామపక్ష ప్రగతిశీల శక్తులు అధికారంలోకి వచ్చాయని గుర్తు చేశారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య హక్కుల కోసం కార్మికుల వ్యవసాయ కార్మికుల రైతాంగం హక్కుల కోసం మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె మరియు గ్రామీణబంధుజరుగుతున్నాయని వీటిలో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అధ్యక్షతన జరిగిన ఈ వార్షికోత్సవ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, జిల్లా నాయకులు చిన్నపంగా నరసయ్య, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, సిడబ్ల్యుసి హమాలి యూనియన్ అధ్యక్షులుబాలరాజు తదితరులు పాల్గొన్నారు.




# కోటలో స్విమ్మింగ్ ఫుల్ ప్రారంబించిన కాంగ్రెస్ నేత గోపాల నవీన్ రాజ్

వరంగల్, అక్షిత బ్యూరో:



శుక్రవారం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ దగ్గర నూతనంగా నిర్మించిన వారాహి స్విమ్మింగ్ ఫుల్ ను కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ స్థానిక కార్పొరేటర్లు బోగి సువర్ణ సురేష్, భైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ లతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈ వేసవి కాలంలో సెలవు దినాలు కావడం వలన చిన్న పిల్లలకు ఈత నేర్పడానికి ఈ స్విమ్మింగ్ ఫుల్ ఎంతగానో ఉపయోగ పడుతుందని పిల్లలకు చిన్నతనంలో ఈత నేర్పడం వలన ప్రమాద సమయంలో ఎంతో ఉపయోగం అని ఈ ప్రాంత ప్రజలందరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో చింతపట్ల అమర్ నాద్, తడం భరత్ లతో పాటు మార్కెట్ చైర్మన్ బండి జనార్ధన్, కత్తేరశాల వేణుగోపాల్,కొత్తపెల్లి శ్రీనివాస్, రాజేష్, చందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి వేడుకలు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.. శంకర్ గౌడ్ 56 వ జయంతి సందర్భంగా గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా మాట్లాడుతూ మా రాజకీయ గురువర్యులు తెలంగాణ మలి దశ ఉద్యమ కారులు కీ శే : కొండకల్ శంకర్ గౌడ్ 56వ జయంతి సందర్భంగా నేడు శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు శంకర్ గౌడ్ చిత్రపటానికి ఘన



నివాళులు అర్పించడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, అంజమ్మ, దారుగుపల్లి నరేష్,పెద్దగోని రమేష్ గౌడ్,ఆకుల యాదగిరి, బురాన్, బాలమణి, మాధవి, సుగుణ తదితరులు పాల్గొనడం జరిగింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# వెల్‌డన్ మోడీ

## సంపాదకీయం...

పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడికి 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ దాడికి భారత్ గట్టిగా ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్థాన్, పిఒకెలోని తొమ్మిది ఉగ్రస్థావరాలపై మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత విరుచుకుపడింది. 100 కు పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఆపరేషన్ సిందూర్ పేరిట పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై మెరుపుదాడులు చేయడంపై పహల్గాం బాధితులే కాదు, యావత్ భారత దేశం హర్షం వ్యక్తం చేస్తోంది. దాయాది శత్రువును ఏమార్చి, అత్యంత పకడ్బందీగా దాడులు చేయడంలో ప్రధాని మోడీ వ్యూహం కీలకంగా పనిచేసింది. మోడీ వ్యూహాన్ని ఎవరూ ముఖ్యంగా పాకిస్థాన్ అంచనా వేయలేకపోయింది. దాడులు ప్రారంభమయ్యే క్షణం వరకూ మోడీ ఎక్కడా తన హావభావాలు వ్యక్తం చేయలేదు. ఎంతో ప్రశాంతతతో గంభీరంగానే వ్యవహరించారు. అంతవరకు అన్ని కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించారు. అర్ధరాత్రి అకస్మాత్తుగా దాడులు చేయించి పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేయించారు. బాలాకోట్ దాడులకు ముందుకూడా మోడీ ఈ విధంగానే ప్రశాంతంగా వ్యవహరించారు. పాక్ దృష్టి మరల్చి పెద్ద పులిలా పంజా విసిరి దెబ్బకొట్టడంలో ప్రధాని మోడీ మరోసారి పైచేయి సాధించారు. ఏమరపాటుగా పాకిస్థాన్ ఉన్నవేళ అదను చూసి పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడింది. పుల్వామా ఉగ్రదాడికి ప్రతీకారంగా 2019 ఫిబ్రవరి 26న బాలాకోట్‌పై భారత్ దాడులు చేసింది. ఆ దాడికి 48 గంటల ముందు ప్రధాని మోడీ ఎప్పటిలాగానే ఎంతో ప్రశాంతంగా తన పనుల్లో నిమగ్నమయ్యారు.



ఈసారి కూడా మంగళవారం రాత్రి ఎబిపి నెట్‌వర్క్ నిర్వహించిన 'ఇండియా ఎట్ 2047' సదస్సులో మోడీ మాట్లాడుతూ సింధు జలాలు మన దేశానివే అని, ఇకనుంచి వాటిని దేశం దాటనివ్వబోమని స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాల కోసమే వాటిని వినియోగిస్తామని స్పష్టం చేశారు. దాదాపు 30 నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో, ప్రధాని మోడీ ముఖంలో ఎక్కడా ఆపరేషన్ సిందూర్ ఛాయలు కనిపించకపోవడం విశేషం. దేశవ్యాప్తంగా బుధవారం నాడు మాక్ డ్రిల్స్‌కు పిలుపు ఇవ్వడం యుద్ధ సన్నద్ధతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారనే సంకేతాలు వచ్చాయి తప్ప మెరుపుదాడుల ఆలోచనలు దాయాది పాకిస్థాన్ ఊహకు రాలేదు. ఈ నిశ్శబ్ద నిశీధి సమయ వ్యూహాన్ని నెరవేర్చడంలో మోడీ చాతుర్యత ప్రశంసలను పొందుతోంది. భారత్ గతంలో జరిపిన మెరుపుదాడుల కంటే ఇప్పుడు నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ పూర్తిగా భిన్నమైంది. 2016లో ఉరి సంఘటన తరువాత నిర్వహించిన మెరుపుదాడులు, 2019లో బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్స్ సహా గతంలో ఎన్నడూ ఇటువంటి దాడులు చేపట్టలేదు.సాంకేతికపరంగా ఈ ఆపరేషన్ అత్యంత బలమైనది. ఎంతో ఖర్చుతో కూడుకున్నది. అంతేకాదు ఉగ్రవాదం విషయంలో గతంలో అనుసరించిన వైఖరి పూర్తిగా మారిపోయిందనే బలమైన సంకేతం పాక్‌కు వెళ్లింది. ఉగ్రవాద మూలాలను పెకలించడంలో భారత్ ఎలాంటి వ్యూహమైనా రూపొందించి లక్షాన్ని సాధించగలదన్న వాస్తవాన్ని పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల నెట్‌వర్కకు హెచ్చరించినట్టయింది. ఆపరేషన్ సిందూర్‌పై పహల్గాం బాధిత కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. మన కుమార్తె సిందూరమే ఆపరేషన్ సిందూర్ అని గర్వంగా చెప్పుకుంటున్నారు. ఆపరేషన్ ప్లాన్ అమలు చేసిన మోడీకి ధన్యవాదాలు తెలుపుతున్నారు. పది రోజుల్లోనే భారత్ ఈ విధంగా ఉగ్రస్థావరాలను ధ్వంసం చేస్తుందని, పహల్గాం దాడిలో అమరులైన వారికి ఈ విధంగా ఆత్మశాంతి అందజేస్తుందని ఊహించలేకపోయామని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దేశమంతా ఆపరేషన్ సిందూర్‌కు జేజేలు పలుకుతూ పార్టీలకు, మతాలకు అతీతంగా సంబరాలు జరుపుకుంటున్నారు.దాడికి బలైన సంతోష్ జగ్‌దలే భార్య ప్రగతి జగ్‌దలే ఈ ఆపరేషన్ పేరు వినగానే తన కళ్లల్లో నీళ్లుతిరిగాయి. మన కుమార్తెల సిందూరం తుడిచిపెట్టిన ఉగ్రవాదులకు ఇదే సరైన సమాధానం అని స్పందించారు. సంతోష్ జగ్‌దలే కుమార్తె అశ్విరి స్పందిస్తూ ఉగ్రవాదుల వల్ల సోదరీమణులు తమ సిందూరం కోల్పోయారని, దానికి గుర్తుగా ఈ దాడులకు ఆపరేషన్ సిందూర్ అని పేరు పెట్టడం హృదయాన్ని కదిలించిందని భావోద్వేగానికి గురయ్యారు. ఇంత బాధలోనూ ఈ ఆపరేషన్ వల్ల ఆనందపడుతున్నామన్నారు. ప్రతీకారం తీర్చుకోడానికి తెగువ చూపించిన ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో బుధవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ ఈ ఆపరేషన్ సిందూర్ దేశానికి గర్వకారణంగా అభివర్ణించారు.పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులు గురించి ఇతర దేశాలకు భారత్ వెల్లడించింది. ఈ దాడులపై ప్రపంచ దేశాల నేతలు తమ స్పందన తెలియజేశారు. ప్రపంచానికి శాంతి కావాలి తప్ప ఘర్షణలు వద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. ఇరుగుపొరుగు దేశాలైన భారత్, పాక్ సంయమనం పాటించాలని చైనా సూచించింది. అమాయకులపై దాడి చేసి దాక్కోవడం కుదరదనే విషయాన్ని ఉగ్రవాదులు తెలుసుకోవాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. కేంద్ర ప్రభుత్వం పిలుపుపై బుధవారం సాయంత్రం 4 గంటలకు దేశవ్యాప్తంగా 224 జిల్లాల్లోని 259 ప్రాంతాల్లో మాక్‌డ్రిల్ ప్రారంభమైంది. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతోపాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పిస్తున్నారు.

# హైదరాబాద్ వేదికగా అతివల అందాల పోటీలు

**నేడు గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభం**

**తెలంగాణ సంస్కృతీ,సంప్రదాయాలకు పెద్దపీట**

**ఆకట్టుకోనున్న కళారూపాల ప్రదర్శనలు**

**రామాచారి బృందంతో అందెశ్రీ తెలంగాణ గీతాలాపన**

**ఇప్పటికే నగరానికి చేరుకున్న సుందరీమణులు**

**మిస్‌వరల్డ్-2024 క్రిస్టినాకు ఘనంగా స్వాగతం**






హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ నగరం ముస్తాబైంది. శనివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం వేదికగా పోటీలు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన అందాల భామలు నగరానికి చేరుకున్నారు. 'మిస్ వరల్డ్- 2024' విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ సుందరి క్రిస్టినా పిస్కోవా శుక్రవారం వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న క్రిస్టినాకు తెలంగాణ అధికారులు ఘనస్వాగతం పలికారు. కళాకారులు సంప్రదాయ రీతిలో ఆమెను స్వాగతించారు. శనివారం కన్నుల పండువగా మిస్ వరల్డ్ 2025 ప్రారంభ ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మిస్ వరల్డ్ ఈవెంట్ లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సంస్కృతి, సౌందర్యం రెండింటి మేళవింపుగా నిర్వహించనున్న మిస్ వరల్డ్ -2025 ఉత్సవాలను తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. తెలంగాణాకు చెందిన వివిధ రకాల జానపద, గిరిజన, శాస్త్రీయ కళలు, హైదరాబాది దక్కని కళారూపాలను ఈ ఉత్సవాలలో సమ్మిళితం చేసి ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ ఖ్యాతిని, సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ప్రయత్నం చేస్తున్నారు.ప్రపంచ దేశాల నుంచి హైదరాబాద్ నగరానికి విచ్చేసే సుందరీమణుల ఆహ్వానం కోసం రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో ఈనెల 3వ తారీఖు నుంచి 9వ తారీఖు వరకు కూచిపూడి, భరతనాట్యం, పేరిణి, కథక్, డప్పులు, బాజాభజంత్రీలు, మంగళ వాయిద్యాల తో కూడిన బృందాలతో స్వాగతం పలికేలా ఏర్పాటు- చేయడం జరిగింది. 24 గంటల పాటు అందుబాటు-లో ఉండి ఈ కళాకారులు ఎయిర్‌పోర్టులో ప్రపంచ సుందరి పోటీలకు విచ్చేస్తున్న సుందరీమణులకు స్వాగతం పలకడం జరిగింది. వారందరూ తెలంగాణ నేల మీద, హైదరాబాదులో కాలిడగానే కుంకుమ తిలకం దిద్ది, హారతులతో వారికి స్వాగతం పలకడం జరిగింది. నేడు గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అత్యంత వైభవంగా జరుగుతున్న



ప్రపంచ సుందరి ప్రారంభోత్సవ వేడుకలలో తెలంగాణ సంస్కృతి, కళలు ఆకట్టుకునేలా రూపొందించడం జరిగింది. వాటిలో మొదట తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో ప్రారంభం అవుతాయి. కవి డాక్టర్ అందెశ్రీ రచించిన ఈ గీతానికి, ఆస్కార్ పురస్కార గ్రహీత ఎం.ఎం.కీరవాణి గారు సంగీతాన్ని సమకూర్చగా, ఈ పాటని ఈ ప్రపంచ సుందరి వేడుకలలో ప్రముఖ గాయకుడు, శిక్షకుడు కొమాండూరి రామాచారి శిష్య బృందం 50 మంది బృంద గీతంగా ఆలపిస్తారు. ఆ తర్వాత కాకతీయుల కాలం నుండి తెలంగాణ శాస్త్రీయ నృత్య రీతిగా ఖ్యాతి గడించిన పేరిణి నాట్య ప్రదర్శన అత్యంత వైభవంగా జరగనుంది. 250 మంది మహిళా కళాకారిణులు పేరిణి లాస్య సంప్రదాయాన్ని అనుసరించి ఈ నృత్యాన్ని ప్రదర్శించబోతున్నారు. దీనికి శ్రీ పేరిణి సందీప్ నృత్య దర్శకత్వం వహించగా, ప్రముఖ సంగీత నిపుణుడు ఫణి నారాయణ గారు స్వరాలు సమకూర్చడం జరిగింది. దాదాపు పది నిమిషాల పాటు- జరిగే ఈ పేరిణి నాట్యం లో సౌందర్యం, సంస్కృతి, స్త్రీల సాధికారత అంశాలు ప్రధానంగా ఉదహరించడం జరిగింది. దాంతోపాటు- కళాకారులు అందరూ కలిసి నక్షత్రం ఆకారం లో, సీతాకోకచిలుక ఆకారాన్ని, అలాగే మిస్ వరల్డ్ లోగో ఆకృతిని కూడా తమ విన్యాసాల లో భాగంగా ప్రదర్శిస్తారు. ఆ తర్వాత ప్రపంచ దేశాల నుంచి విచ్చేసిన సుందరీమణుల పరిచయ కార్యక్రమానికి ప్రారంభ సూచికగా, ఖండాల వారీగా తెలంగాణ జానపద, గిరిజన కళారూపాల ప్రదర్శనలతో ప్రారంభమవుతాయి. వాటిలో భద్రాచలం గోదావరి పరివాహక ప్రాంతానికి పట్టు-గొమ్మగా నిలిచిన కొమ్ము కోయ కళాకారులు శ్రీ రామకృష్ణ బృందం ప్రదర్శన ఉంటు-ంది. ఆ తర్వాత ఆదిలాబాద్ ప్రాంతం నుంచి గోండు జాతి ప్రజల విశిష్ట కళారూపం గుస్సాడీ కళా ప్రదర్శన శ్రీ కత్లే శ్రీధర్ బృందంతో మరొక ఖండానికి సంబంధించిన సుందరీమణులు వేదిక కి పరిచయం అవుతారు. అలాగే తెలంగాణ జానపద సంప్రదాయానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచే డప్పులు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ అందే భాస్కర్ బృందంతో, తెలంగాణ గిరిజన వైభవానికి ప్రతీకగా నిలిచే బంజారా మహిళల విన్యాసాలు శ్రీమతి స్వప్న బృందంతో ప్రదర్శనకి వస్తాయి. ఆ తర్వాత తెలంగాణ గ్రామీణ పల్లె జీవన ప్రతీకగా నిలిచిన ఒగ్గుడోలు కళా విన్యాసాలు ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ యువ పురస్కార గ్రహీత శ్రీ చౌదరపల్లి రవి కుమార్ బృందంచే ప్రదర్శితమవుతోంది. ఈ కళారూపాలు అన్నింటి మేళవింపుగా ముగింపు ఉంటుంది. ఇలా సౌందర్యం, సంస్కృతి రెండు కలగలిసిన వేడుకగా ఈ ప్రారంభోత్సవ సంబరాలు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించింది.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# క్రికెట్ స్టేడియంపై భారత్ డ్రోన్ దాడి..

## దెబ్బకు పాక్ లీగ్ మ్యాచ్‌లు తరలింపు

**అక్షిత ప్రతినిధి :**

భారత్, పాకిస్థాన్ మధ్య ఏర్పడిన యుద్ధంతో క్రికెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. భారత్‌లో జరుగుతున్న ఐపీఎల్‌తోపాటు పాకిస్థాన్‌లో జరుగుతున్న పీఎస్‌ఎల్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. భారత్ చేస్తున్న దాడులతో పాకిస్థాన్ గజగజ వణుకుతుండగా.. క్రికెటర్లకు కూడా అదే పరిస్థితి ఎదురైంది. భారత్ చేస్తున్న దాడుల్లో పాక్‌లోని ప్రముఖ స్టేడియంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. ఆ స్టేడియంపై భారతదేశం ప్రయోగించిన డ్రోన్ పడడంతో క్రికెటర్లు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకున్నారు. భారత్ దెబ్బకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వెంటనే మ్యాచ్‌లన్నింటిని ఇతర నగరానికి తరలించింది. ఆ వార్త వివరాలు ఇలా ఉన్నాయి.పాకిస్థాన్‌లో ఉన్న స్టేడియాల్లో రావల్పిండి ప్రధానమైనది. అక్కడ పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రస్తుతం జరుగుతోంది. ఈ లీగ్ మ్యాచ్‌ల్లో భాగంగా రావల్పిండి స్టేడియంలో కూడా మ్యాచ్‌లు జరుగుతున్నాయి. ఇదే స్టేడియంలో గురువారం పెషవర్ జల్మీ, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ జరగాల్సి ఉంది. కానీ భారత్‌తో నెలకొన్న యుద్ధ వాతావరణంతో ఈ స్టేడియంలో మ్యాచ్‌పై సందిగ్ధం ఏర్పడింది. ఇదే క్రమంలో ఆ స్టేడియంపై భారతదేశం డ్రోన్‌ను ప్రయోగించింది. దీంతో జరగాల్సిన ఆ మ్యాచ్ అర్ధంతరంగా ఆగిపోయింది. భారత్ చేసిన దాడిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు దిగ్భ్రాంతికి గురయ్యింది. క్రీడాకారుల క్షేమం దృష్ట్యా పీఎస్‌ఎల్ మ్యాచ్‌లన్నింటిని రావల్పిండి నుంచి కరాచీకి తరలించారు. జరగాల్సిన 10 మ్యాచ్‌లు అక్కడకు తరలించారని తెలుస్తోంది. భారతదేశంలో కూడా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉంది. సరిహద్దు ప్రాంతాల్లో భీకర వాతావరణం ఉన్న నేపథ్యంలో ఐపీఎల్ మ్యాచ్‌లపై సందిగ్ధం నెలకొంది. మే 11వ తేదీన ఐపీఎల్‌లో భాగంగా జరగాల్సిన ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ ధర్మశాలలో కాకుండా అహ్మదాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం యుద్ధం నేపథ్యంలో ధర్మశాలలో తీవ్ర ఆంక్షలు అమల్లో ఉన్నాయి. గగనతలం మూసివేయడంతో అక్కడకు క్రికెటర్లు వెళ్లలేని పరిస్థితి. అంతేకాకుండా పాక్ నుంచి దాడులు జరిగే అవకాశం ఉండడంతో ఆ మ్యాచ్‌ను అహ్మద్‌బాద్‌కు పంపించారు. అయితే ఇప్పటికే ధర్మశాలలో క్రికెటర్లు ఉండడంతో గురువారం పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య మ్యాచ్ జరగనుంది.



# ఐపీఎల్ నిరవధిక వాయిదా..!

## ఉద్రిక్త పరిస్థితుల్లో బీసీసీఐ కీలక నిర్ణయం

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 18వ సీజన్ నిరవధికంగా వాయిదా వేసినట్లు బీసీసీఐ ప్రకటించింది. భారత్ పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితుల్లో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ తెలిపింది. ప్లేఆఫ్స్ రేసు రసవత్తరంగా మారుతుంది. ఆటగాళ్ల భద్రత విషయంలో రాజీపడకూడ్దన్న ఉద్దేశ్యంతోనే వాయిదా వేసినట్లు బీసీసీఐ అధికారులు తెలిపారు. ఓ వైపు దేశం యుద్ధం చేస్తుంటే..ఇలాంటి సమయంలో క్రికెట్ మ్యాచులు నిర్వహించడం సరైంది కాదని వెల్లడించింది. ఇప్పటికే పంజాబ్, ఢిల్లీ, మ్యాచ్ భద్రతా కారణాలవల్ల మధ్యలోనే రద్దు చేసిన విషయం తెలిసిందే. నేడు లఖ్ నవూ, ఆర్సీబీ మధ్య లఖ్ నవూలోని ఏకనా స్టేడియంలో మ్యాచ్ జరగాల్సింది. టోర్నీని వాయిదా వేసినప్పటికీ ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారనేది మాత్రం బీసీసీఐ ఇంకా వెల్లడించలేదు. కాగా భారత్ పాక్ మధ్య ఉద్రిక్తత నేపథ్యంలో అందరూ ఊహించినట్లుగానే ఐపీఎల్ నిరవధికంగా వాయిదా పడింది. ధర్మశాలలో ఉన్న పంజాబ్, ఢిల్లీ క్యాపిటల్స్ ఆటగాళ్లను సిబ్బందిని అక్కడి నుంచి ఢిల్లీకి తరలించేందుకు మొదట ప్రత్యేక రైలును ఏర్పాటు చేసింది బీసీసీఐ. వందేభారత్ లో తరలించేందుకు రెడీ అయ్యింది. అయితే తాజా కథనాల ప్రకారం..ఆ రైలు వెళ్లేందుకు రైల్వేశాఖ అనుమతి లేకపోవడంతో పఠాన్ కోట్ మీదుగా వెళ్లాల్సిన నేపథ్యంలో రిస్క్ తీసుకోదలుచుకోలేదని రైల్వే వర్గాలు తెలిపాయి. దీంతో మరో విధంగా ఆటగాళ్లను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది బీసీసీఐ . బస్సుల్లోనే ఢిల్లీకి తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు సమాచారం.

# భారత మార్కెట్ బేఫికర్..

## పాకిస్థాన్‌తో ఉద్రిక్తతల ప్రభావం తాత్కాలికమే

## దీర్ఘకాలంలో లాభాల్నే పంచిన చరిత్ర దేశీయ సూచీలది

## ఒడిదొడుకుల్ని దాటుకొని మదుపరుల పెట్టుబడులు

## ప్రస్తుత పరిస్థితుల్లో నిపుణుల సూచనలేంటి?

## భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొన్నాయి.

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'.. దాయాదిని ఆర్థికపరంగానూ కోలుకోలేని దెబ్బతీస్తున్నది.రెండు రోజుల్లో పాకిస్థాన్ స్టాక్ ఎక్సే ంజ్ 10వేల పాయింట్లకుపైగా నష్టపోయింది. భారతీయ స్టాక్ మార్కెట్లూ ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. అయితే భయపడాల్సిందేమీ లేదని ఈక్విటీల గత చరిత్రనే చెప్తున్నది.ముంబై, పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'.. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల్ని తీవ్రతరం చేసింది. ఇరు దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇవి అటు పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్, ఇటు భారతీయ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లనూ ప్రభావితం చేస్తున్నాయి. బుధ, గురువారాల్లో పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఏకంగా 10వేల పాయింట్లకుపైగా నష్టపోయింది. ఇక బుధవారం లాభాల్లో ముగిసినా.. గురువారం మాత్రం దేశీయ సూచీలు నష్టాలకే పరిమితమయ్యాయి. అయితే ఈ నష్టాలు తాత్కాలికమేనని గతంలో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు చోటుచేసుకున్నప్పుడు భారత స్టాక్ మార్కెట్ల ప్రదర్శనను చూస్తే అర్థమవుతున్నది.

### ఇదీ సంగతి..

1999 నుంచి చూస్తే ఇప్పటిదాకా భారత్-పాక్ మధ్య ప్రధానంగా 6 ఉద్రిక్తకర ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇందులో మెజారిటీ సమయాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు మదుపరులకు లాభాలనే పంచాయి. అమెరికా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదైన టాప్-500 కంపెనీల షేర్ల తీరుతెన్నులను ప్రతిబింబించే ఎస్అండ్‌పీ 500 ఇండెక్స్‌తో పోల్చితే ఆయా సమయాల్లో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ, 30 షేర్ల సెన్సెక్స్ ప్రదర్శన ఎంతో మెరుగ్గా ఉన్నది మరి. ఆయా ఘటనలు జరిగిన రోజుల్లో సూచీ నష్టాలకు లోనైనా.. ఆ తర్వాత మాత్రం లాభాల్లోనే దూసుకెళ్లింది. ప్రతీసారీ సూచీలు త్వరగానే కోలుకున్నాయి. ముఖ్యంగా దాయాది దేశానికి ధీటుగా భారత్ స్పందించిన ప్రతిసారీ మదుపరుల్లో ఉత్సాహం ఉరకలెత్తింది. విదేశీ మదుపరులూ పెట్టుబడుల ప్రవాహానికి మద్దతు పలకడం గమనార్హం. కార్గిల్ యుద్ధం, పార్లమెంట్‌పై ఉగ్రదాడి, ముంబై ఉగ్రదాడులు, పఠాన్ కోట్ దాడి.. ఆ తర్వాత జరిగిన పరిణామాల వేళ విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) భారతీయ మార్కెట్లలో పెట్టుబడులకే ప్రాధాన్యతనిచ్చారు.

### ఆతిథ్య, విమాన, రక్షణ షేర్లపై..

భారత్-పాక్ ఉద్రిక్తతలు.. ఆతిథ్య, విమానయాన, రక్షణ రంగాల్లోని సంస్థల షేర్లను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయి. పర్యాటక, ప్రయాణ సేవలకు అంతరాయం కలగడం వల్ల హోటల్స్, ఏవియేషన్ కంపెనీల షేర్లు నష్టాలకు గురవుతుంటే.. డిఫెన్స్ ఆధారిత కంపెనీల షేర్లకు డిమాండ్ వచ్చిపడుతున్నది. పరిస్థితులు చక్కబడ్డాక హోటల్స్, ఏవియేషన్ షేర్లు తిరిగి పుంజుకుంటున్నాయి. అయితే డిఫెన్స్ కంపెనీల షేర్లకు ఆదరణ క్రమేణా పెరుగుతున్నట్టు గణాంకాలు చెప్తున్నాయి.

### దేశీయ మార్కెట్‌కు వార్ సెగ

'ఆపరేషన్ సిందూర్', ఆ తర్వాత భారత్-పాక్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో భారతీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 411.97 పాయింట్లు లేదా 0.51 శాతం కోల్పోయి 80,334.81 వద్ద ముగిసింది. ఒకానొక దశలో 80,927.99 వద్దకు పెరిగినా.. మరో దశలో 79,987.61 వద్దకు క్షీణించింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 140.60 పాయింట్లు లేదా 0.58 శాతం పడిపోయి 24,273.80 వద్ద నిలిచింది. ఇంట్రా-డేలో 264.20 పాయింట్లు పతనం కావడం గమనార్హం. అయితే బుధవారం సూచీలు లాభాల్లోనే స్థిరపడ్డ విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజా నష్టాలు.. మదుపరుల సంపదను రూ.5 లక్షల కోట్లకుపైగా హరించుకుపోయేలా చేశాయి. ఈ ఒక్కరోజే రూ.5,00,037.74 కోట్లు దిగజారి బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.4,18,50,596.04 కోట్లకు పరిమితమైంది. ఆటో, ఫైనాన్స్, స్టీల్, టెలికం, బ్యాంకింగ్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి.

### భీకర నష్టాల్లో పాక్ సూచీ

పాకిస్థాన్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (పీఎస్ఎక్స్)లో నష్టాల వరద పారుతున్నది. పాక్ కవ్వింపు చర్యలకు భారత్ ధీటుగా బదులిస్తుండటం, అంతర్జాతీయ సమాజం నుంచి దాయాది దేశంపై పెరుగుతున్న ఒత్తిళ్ల నడుమ.. మదుపరులు పెద్ద ఎత్తున పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం మరో 6,500 పాయింట్లదాకా పీఎస్ఎక్స్ ఇండెక్స్ పతనమైంది. 6,482.21 పాయింట్లు లేదా 5.89 శాతం క్షీణించి 1,03,526.82 వద్ద ముగిసింది. బుధవారం 3,521 పాయింట్లు (3.10 శాతం) పడిపోయిన విషయం తెలిసిందే. ఒకానొక దశలోనైతే 6,561 పాయింట్లు దిగజారింది. గురువారం సైతం ఇంట్రా-డేలో 6,948.73 పాయింట్లు కోల్పోయింది. దీంతో ఈ రెండు రోజుల్లోనూ స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌ను పీఎస్ఎక్స్ వర్గాలు ఆపేశాయి. ఈ నష్టాల దెబ్బకు పాక్ ఆర్థిక మంత్రిత్వ శాఖ చెప్తున్న ధైర్య వచనాలు కూడా ఏమాత్రం ఫలితాన్నివ్వలేకపోతున్నాయి. మొత్తానికి గత రెండు రోజుల్లో 10వేల పాయింట్లకుపైగా నష్టాలను పీఎస్ఎక్స్ మూటగట్టుకున్నది.

### అప్రమత్తత అవసరం

'ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు తక్షణమే మార్కెట్ ఒడిదొడుకులకు దారితీశాయి. అయితే పరిస్థితులను జాగ్రత్తగా గమనిస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉన్నది. కార్గిల్ వార్, ముంబై ఉగ్రదాడుల సమయాల్లో 4 శాతం.. పార్లమెంట్ దాడి, బాలాకోట్ ఎయిర్‌స్ట్రైక్ వేళల్లో 3 శాతం చొప్పున సెన్సెక్స్, నిఫ్టీ క్షీణించాయి. కానీ ఇది తాత్కాలికం. దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు మంచి లాభాలనే పంచాయి. కార్గిల్ వార్ తర్వాత సెన్సెక్స్ 63 శాతం పుంజుకున్నది. అలాగే పార్లమెంట్‌పై దాడి అనంతర పరిస్థితుల్లో 20 శాతం, ముంబై దాడులు, బాలాకోట్ ఘటనల తర్వాత 60 శాతం, 15 శాతం చొప్పున పెరిగాయి. దీన్నిబట్టి మార్కెట్ ఒడిదొడుకులు స్వల్ప కాలానికి చెందినవేనని స్పష్టమవుతున్నది.

-పంకజ్ సింగ్, స్మార్ట్‌వెల్త్.ఏఐ వ్యవస్థాపకుడు

'ఆపరేషన్ సిందూర్' నేపథ్యం లో మార్కెట్లలో ఒడిదొడుకు లు సహజం. ప్రస్తుత పరిస్థితులకు భీతిల్లి షార్ట్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్ల దిశగా వెళ్లకపోవడమే మంచిది. లాంగ్ టర్మ్ ఇన్వెస్ట్‌మెంట్లకు లాభం ఉంటుంది. వేచిచూసే ధోరణి ఇప్పటికైతే ఉత్తమం అని చెప్పవచ్చు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## కియా కారెన్స్ క్లావిస్ మోడల్

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**


దక్షిణ కొరియాకు చెందిన వాహన సంస్థ కియా.. దేశీయ మార్కెట్‌కు మరో మాడల్‌ను పరిచయం చేసింది. కారెన్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలోభాగంగా 'క్లావిస్' మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దేశీయంగా అత్యంత ప్రజాదరణ పొందిన మల్టీ-పర్పస్ వాహనమైన కారెన్స్‌లోనే ఇది ప్రీమియం వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ప్రస్తుతానికి ధర, ఇతర వివరాలు వెల్లడించలేదు. 1.5 లీటర్ల పెట్రోల్, డీజిల్ ఇంజిన్ కలిగిన ఈ మాడల్‌లో ఆరు స్పీడ్ గేర్లు, 26 ఇంచుల డిస్‌ప్లే వంటి ఫీచర్స్‌తో తీర్చిదిద్దింది. ఈ మాడల్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న డీలర్ల వద్ద రూ.25 వేలు ముందస్తుగా చెల్లించి బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని కంపెనీ నేషనల్ హెడ్, హర్దీప్ సింగ్ తెలిపారు. ఈ నూతన మాడల్‌తో మల్టీపర్పస్‌తోపాటు ఎస్‌యూవీ విభాగంలో పోటీ మరింత తీవ్రతరంకానున్నదన్నారు. గడిచిన సంవత్సరంలో 60 వేల యూనిట్ల వాహనాలను విక్రయించగా, ఈ నూతన మాడల్‌తో ఈ ఏడాది 20-25 శాతం వృద్ధిని సాధించే అవకాశాలున్నాయని పేర్కొన్నారు.



# భారత సైన్యం నుంచి ధోనీకి పిలుపు!

## రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ





పాకిస్థాన్‌తో యుద్ధం నేపథ్యంలో భారత సైన్యానికి సాయం అందించాలంటూ ప్రాదేశిక సైన్యానికి పిలుపు అందింది. ఈ మేరకు రక్షణ మంత్రిత్వ శాఖ గెజిట్ జారీ చేసింది. ప్రాదేశిక సైన్యం సేవలను ఉపయోగించుకునేందుకు భారత సైనిక అధ్యక్షుడికి పూర్తి అధికారం ఉందని చెప్పింది. సైన్యానికి అనుబంధంగా ఉంటూ ప్రాదేశిక సైన్యం చేయూత అందించనుంది.గతంలో కూడా సైన్యానికి ప్రాదేశిక సైనిక వర్గం సేవలు అందించింది. ఇప్పుడు కూడా సేవలు అందించబోతుంది. ఆపరేషన్ పరాక్రమ్, కార్గిల్ యుద్ధ సమయంలోనూ ప్రాదేశిక సైన్యం.. భారత సైనిక దళానికి సేవలు అందించింది. ఈ ప్రాదేశిక సైన్యంలో చాలా మంది ప్రముఖులు ఉన్నారు. లెఫ్టినెంట్ కల్నల్ హోదాలో టీమిండియా మాజీ కెప్టెన్‌లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్ ఉండగా.. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్ కూడా ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హోదాలో కొనసాగుతున్నారు. ప్రాదేశిక సైన్యం అనేది స్వచ్ఛంద పౌరులతో కూడిన సైనిక సంస్థ, వీరు దేశానికి అవసరమైనప్పుడు సేవ చేయడానికి శిక్షణ పొందుతారు.మహేంద్ర సింగ్ ధోనీకి 2011లో భారత ప్రాదేశిక సైన్యం గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది. ఇది క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా దక్కింది. ధోనీ పారాట్రూపర్ శిక్షణ కూడా తీసుకున్నాడు. ఆ ట్రైనింగ్‌లో అర్హత కూడా సాధించాడు. 2019 వన్డే ప్రపంచకప్ పరాజయం అనంతరం.. ధోనీ తన బెటాలియన్‌తో కలిసి కాశ్మీర్ లోయలో దాదాపు 15 రోజుల పాటు పెట్రోలింగ్, గార్డ్, పోస్ట్ డ్యూటీ వంటి విధుల్లో పాల్గొన్నాడు. ఇది అతని అభ్యర్థన మేరకు ఆర్మీ హెడ్‌క్వార్టర్స్ అనుమతి ఇచ్చింది.ప్రాదేశిక సైన్యంలో ధోనీ గౌరవ హోదాలో ఉన్నందున, అవసరమైతే అతన్ని కూడా విధులకు పిలిచే అవకాశం ఉంది. కానీ ప్రత్యేకంగా ధోనీకి భారత



సైన్యం నుంచి ఎలాంటి పిలుపు రాలేదు. ధోనీ తరహాలోనే క్రికెట్‌కు చేసిన సేవలకు గుర్తింపుగా కపిల్ దేవ్‌కు కూడా భారత ప్రాదేశిక సైన్యంలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదా దక్కింది. మాజీ కేంద్ర మంత్రి సచిన్ పైలెట్.. ప్రాదేశిక సైన్యంలో కెప్టెన్ హోదా కలిగి ఉన్నారు. ఆయన గౌరవ హోదాలో కాకుండా.. సాధారణ అధికారిగా ఇందులో చేరారు. ఇందుకు కావాల్సిన శిక్షణను ఆయన పూర్తి చేశారు. ఈ కఠిన సమయంలో భారత్ ఆర్మీకి ఈ ముగ్గురు ప్రముఖులు అండగా నిలవవచ్చు.



# పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

## పేదవారు పైకి వచ్చేవరకు పోరాడుతా
## అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి
## పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం
## హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు





**అనంతపురం, అక్షిత ప్రతినిధి :**

పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు



చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు. పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె-క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు-బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com





## కర్మణ్యే వాధికారస్తే..

బ్రహ్మాజీ, శత్రు, మాస్టర్ మహేంద్ర కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కర్మణ్యే వాధికారస్తే'. అమర్‌దీప్ చల్లపల్లి దర్శకుడు. డీఎస్ఎస్ దుర్గాప్రసాద్ నిర్మించారు. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు మాట్లాడుతూ 'క్రైం, ఇన్వెస్టిగేషన్ చిత్రమిది. ఉత్కంఠభరితమైన కథ, కథనాలతో సాగుతుంది' అన్నారు. మంచి ఫిలాసఫికల్ పాయింట్‌తో తెరకెక్కించిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఇదని నిర్మాత పేర్కొన్నారు. బెనర్జీ, పృథ్వీ, శివాజీ రాజా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: గ్యాని.



## 'దువా' అంటే ప్రార్థన అని అర్థం



గత ఏడాది సెప్టెంబర్‌లో ఓ ఆడబిడ్డకు దీపికా పదుకొణె జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అమ్మగా తాను అనుభవిస్తున్న మాతృత్వానుభవాల గురించి దీపిక మాట్లాడారు. 'తల్లిగా నేను అనుభవిస్తున్న ఆనందాన్ని మాటల్లో చెప్పలేను. ఎంతో కష్టపడి సంపాదించుకున్న స్థానం ఇది. గర్భిణిగా ఉన్నప్పుడు ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నా. ముఖ్యంగా 8,9 నెలల్లో అయితే చాలా కష్టం అనిపించింది. ఆ సమయంలో నాకు అండగా నా కుటుంబం, స్నేహితులు ఉండటం వల్లే ధైర్యంగా బిడ్డకు జన్మనివ్వగలిగాను. మా అమ్మాయికి మంచి పేరు కోసం అన్వేషించాం. చివరకు 'దువా' అని నామకరణం చేశాం. 'దువా' అంటే ప్రార్థన అని అర్థం.' అని తెలిపారు దీపిక. ఇంకా చెబుతూ 'ఓ వైపు తల్లిగా ఉండి, మరోవైపు షూటింగ్‌లలో పాల్గొనడం నాకు పెను సవాలుగా మారింది. మాతృత్వపు మాధుర్యాన్ని ఆస్వాదిస్తూ.. సినిమాను పక్కనపెడితే కెరీర్ పాడవుతుంది. అందుకే.. ఇక షూటింగులపై దృష్టి పెట్టాలనుకుంటున్నా. తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే షూటింగుల్లో పాల్గొంటా.' అని తెలిపారు దీపిక పదుకొణె.



## ప్రచారంలో వేగం పెంచిన కుబేర

తమిళ అగ్ర నటుడు ధనుష్ హీరోగా టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతోన్న 'కుబేర' చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి. రష్మిక కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున ప్రత్యేక పాత్ర పోషిస్తున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 20న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో సినిమా విడుదల కానుంది. ప్రమోషన్‌లో భాగంగా ఇప్పటివరకూ విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. తాజాగా ఈ సినిమాకు చెందిన కొత్త పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ధనుష్, రష్మిక ఇద్దరూ నవ్వుతూ కనిపిస్తున్న ఈ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. రీసెంట్‌గా విడుదల చేసిన ఫస్ట్ సింగిల్ 'పోయిరా పోయిరా మామ..'

## వృశ్చికం.. సస్పెన్స్ హారర్ థ్రిల్లర్

మంగపుత్ర స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న సస్పెన్స్ హారర్ థ్రిల్లర్ 'వృశ్చికం'. యశ్విక కథానాయిక. శివరామ్ నిర్మాత. ఈ సినిమా షూటింగ్ గురువారం హైదరాబాద్ ఫిల్మ్‌నగర్ దైవసన్నిధానంలో పూజాకార్యక్రమాలతో మొదలైంది. ముహూర్తపు సన్నివేశానికి నటులు కోసూరి సుబ్రహ్మణ్యం కెమెరా స్విచ్ఛాన్ చేయగా, సుప్రీంకోర్ట్ అడ్వకేట్ హబీబ్ సుల్తానా క్లాప్ ఇచ్చారు. పరుచూరి గోపాలకృష్ణ గౌరవ దర్శకత్వం వహించారు. సస్పెన్స్, థ్రిల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఆకట్టుకుంటుందని, 45రోజుల్లో షూటింగ్ పూర్తి చేస్తామని, రామచంద్రాపురం, భద్రాచలం, హైదరాబాద్ ప్రాంతాల్లో చిత్రీకరణ జరుపుతామని, అడ్వాన్స్ టెక్నాలజీతో సినిమా ఉంటుందని మంగపుత్ర తెలిపారు.





## శోభిత ప్రెగ్నెన్సీపై నెట్టింట జోరుగా ప్రచారాలు.. క్లారిటీ ఇచ్చిన ముద్దుగుమ్మ

ఇటీవల చాలా మంది సెలబ్రిటీలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఇక వారు పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు నెట్టింట తెగ ప్రచారాలు సాగుతున్నాయి. శోభితా ధూళిపాళ్ల, లావణ్య త్రిపాఠిలు ప్రెగ్నెంట్ అంటూ కొన్ని వార్తలు రాగా, ఆ వార్తలని నిజం చేసింది లావణ్య త్రిపాఠి. సోషల్ మీడియా ద్వారా వారు త్వరలో పండంటి బిడ్డకు జన్మనివ్వబోతున్నట్టు తెలియజేశారు. ఇక శోభిత కూడా ప్రెగ్నెంట్ అంటూ ప్రచారాలు సాగుతున్న సమయంలో శోభిత క్లారిటీ ఇచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన -2025 సమ్మిట్లో శోభిత ధూళిపాల వదులుగా ఉండే చీర కట్టుకొని కనిపించడంతో ప్రెగ్నెన్సీ రూమర్స్ ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో శోభిత ప్రెగ్నెన్సీపై ఆమె టీమ్ స్పందించింది. 'గుడ్ న్యూస్ ' ఒట్టి పుకారు మాత్రమే. శోభిత పర్సనల్ లైఫ్ గురించి వినిపిస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదంటూ ఆమె టీమ్ తెలియజేసింది. ప్రస్తుతం శోభిత తన వైవాహిక జీవితం ఆస్వాదిస్తుంది, మాతృత్వంపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తెలియజేసింది. దీంతో గత కొద్ది రోజులుగా వస్తున్న వార్తలకు ఫుల్ స్టాప్ పడింది. ఇక అక్కినేని వారసులు రావడానికి ఇంకాస్త టైమ్ పట్టనుందని అర్థమవుతుంది. గతేడాది డిసెంబర్ లో నాగ చైతన్య, శోభితల వివాహం జరిగింది. పెళ్లి తర్వాత శోభిత సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియా ద్వారా మాత్రం తెగ సందడి చేస్తుంది.

# జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం





## త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు

## టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. విరాహత్ అలీ, కే. రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం దక్కకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్ గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్దిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూజే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.





# సిబిఐ ఎస్ఐగా సన్నిధి సౌమ్యశ్రీ ఎంపిక

### ఘనంగా సన్మానించిన వాసవి క్లబ్





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఎస్ఐ గా సన్నిధి సౌమ్యశ్రీ ఎంపీ కావడం హర్షించదగ్గ విషయమని, అత్యుత్తమ విజయానికి వాసవి క్లబ్ రీజియన్ -2 ప్రతినిధులు సౌమ్యశ్రీను శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో డైమండ్స్ చెస్ అకాడమీలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా సిబిఐ మహిళా అధికారిగా ఎంపికైన ఘనత సన్నిధి సౌమ్యశ్రీ దక్కిందని వారు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం జప్తి వీరప్పగూడెం గ్రామానికి చెందిన సన్నిధి కోటయ్య సునీత కుమార్తె సౌమ్యశ్రీ మిర్యాలగూడ ప్రాంతానికి పేరు తీసుకురావడం జరిగిందని అందరికీ గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో సన్నిధి సౌమ్య తల్లిదండ్రులు సన్నిధి కోటయ్య, సునీత, సోదరుడు సన్నిధి సాయి చరణ్, వాసవి క్లబ్ ఐపిసి డైమండ్ మాశెట్టి శ్రీనివాస్, డిస్టిక్ ఇంచార్జ్ సామ శ్రీనివాస్, సంతోషి, జస్టిస్ అడ్వకేట్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ దిలీప్, జస్టిస్ అడ్వకేట్స్ క్లబ్ మాజీ ప్రెసిడెంట్ మాశెట్టి దివ్యశ్రీ, కపుల్స్ క్లబ్ ట్రెజరర్ గుండా రవిగుప్తా, మాజీ ఆర్ఇసి మందాలపు శ్రీనివాస్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో సెంట్రో మాల్ లో అగ్ని ప్రమాదం

### పక్క షాపింగ్ మాల్ ల కి అంటుకున్న మంటలు.

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..



చందానగర్ లోని సెంట్రో షాపింగ్ మాల్ లో షార్ట్ సర్క్యూట్ కారణం గా అగ్ని ప్రమాదం ఏర్పడి ఆ మంటలు ఉవ్వెత్తున ఎగిసి పక్కన ఉన్న షాపు లకి సైతం పాకీ పాక్షికంగా దెబ్బతిన్నాయి. సమయానికి అగ్ని మాపక వాహనము ట్రాఫిక్ జామ్ కారణంగా సమయానికి చేరుకోక పోవడం తో సెంట్రో షాపింగ్ మాల్ తీవ్ర అగ్ని కిలలలో తీవ్రంగా దగ్ధం అయ్యింది శుక్రవారం సాయంత్రం 8 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ట్రాఫిక్ సమయం లో సుమారు మూడు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించి పోయింది పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సివుంది. నగరాల్లో ఈ ఘటన తో షాపింగ్ మాల్స్ భద్రత పై చర్యలు తీసుకోవాలని ప్రజలు చర్చా జరిగింది. అనంతరం అగ్ని మాపక వాహన సిబ్బంది మంటలను అదుపు చేసారు. ఎంత మేర నష్టం జరిగిందో తెలియాల్సి ఉంది.

# ఇండియన్ ఆర్మీకి రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తా

### నటుడు విజయ్ దేవరకొండ ప్రకటన

హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :

శత్రుదేశం పాకిస్థాన్ పై భారత్ సాగిస్తున్న యుద్ధానికి దేశమంతా మద్దతు పలుకుతోంది. ఇలాంటి టైమ్ లో రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా ఇండియన్ ఆర్మీకి మద్దతు తెలిపాడు. మొదటి నుంచి ఇండియన్ ఆర్మీ మీద ఎప్పటికప్పుడ పోస్టులు పెడుతూ మద్దతు తెలుపుతున్నాడు విజయ్. మొన్న ఆపరేషన్ సింధూర్ పై కూడా ప్రశంసలు కురిపించాడు. కానీ పాక్ చేస్తున్న దొంగ దాడులను మన ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కొంటుంది. ఈ క్రమంలోనే ఇండియన్ ఆర్మీకి సెలబ్రిటీలు, ప్రముఖులు మద్దతు చెబుతున్నారు. తాజాగా రౌడీ స్టార్ ఓ కీలక ప్రకటన చేశాడు. దేశం కోసం త్యాగాలు చేస్తున్న ఇండియన్ ఆర్మీకి తన రౌడీ బ్రాండ్ దుస్తులు అందిస్తానని ప్రకటించాడు. ఈ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ ప్రకటనను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. విజయ్ ప్రస్తుతం కింగడమ్ సినిమా పనుల్లో బిజీగా ఉంటు-న్నాడు. అలాగే విజయ్ సాంకృత్యన్ తో ఓ సినిమా చేస్తున్నాడు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యం



వార్త 7లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం, 10 మే 2025

పేజీలు : 8


# అర్హులైన జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇండ్లు

ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం

రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి ప్రొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

వార్త 8లో





## హేమంత్ బోర్కడే ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్..

వార్త 8లో



## ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్

వార్త 8లో

## ఎస్ బి ఐ స్టాండింగ్ కౌన్సిల్ గా గోపోజి. మోజెస్ క్రిస్టోఫర్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది గోపోజి. మోజెస్ క్రిస్టోఫర్ ను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించినట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డివిజనల్ జనరల్ మేనేజర్ ఒక లేఖలో తెలిపారు. స్టాండింగ్ కౌన్సిల్ గా నియమించడం పట్ల పలువురు జూనియర్ సీనియర్ న్యాయవాదులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# సవ్యంగా కొనుగోలు కేంద్రం

రికార్డుల ప్రక్రియ భేష్ కలెక్టర్ ఇలా త్రిపాఠి

నాంపల్లి మండలం పెద్దాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అభినందించారు. శుక్రవారం ఆమె నాంపల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వార్త 2లో





## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు అల్పాహారం

వార్త 8లో

# సవ్యంగా కొనుగోలు కేంద్రం

## రికార్డుల ప్రక్రియ భేష్

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నాంపల్లి మండలం పెద్దాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహిస్తుండడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అభినందించారు. శుక్రవారం ఆమె నాంపల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పెద్దాపురం గ్రామంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలోని ఐ కె పి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా, ధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్య లేకుండా ధాన్యం సేకరణ చేయడం, నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చేలా రైతులకు అవగాహన కల్పించడం, రికార్డులను సరిగా నిర్వహించడంలో ఎలాంటి సమస్య లేకుండా చూసుకోవడం పట్ల ఆమె కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అభినందిం చారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ నాంపల్లి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని



ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ధాన్యాన్ని తనిఖీ చేసిన అనంతరం సమయానికి లారీలు రాకపోవడంపై గమనించి ప్రతిరోజు ఐదు లారీలు ఏర్పాటు చేయాలని జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్ ను ఆదేశించారు. అలాగే రైతులు కేంద్రానికి తాలు,తరుగు ,చెత్త వంటి వాటితో ధాన్యాన్ని తీసుకురాగా గమనించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు పూర్తి నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకురావాలని కోరారు. మధ్య దళారీలు ధాన్యాన్ని తీసుకొస్తే ఎట్టి పరిస్థితులలో ధాన్యాన్ని తీసుకోవద్దని కేంద్రం ఇంచార్జిని ఆదేశించారు. రైతులు మాత్రమే ధాన్యాన్ని తీసుకురావాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, తదితరులు ఉన్నారు.

# భీంరెడ్డి సేవలు చిరస్మరణీయం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మిర్యాలగూడ మాజీ ఎంపి, పొలిట్ బ్యూరో సభ్యులు భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సభ దిరావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన రామచంద్రగూడెం వై జంక్షన్ భీమిరెడ్డి నరసింహారెడ్డి విగ్రహం దగ్గర నిర్వహించడం జరిగింద ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ భీమిరెడ్డి నరసింహారెడ్డి భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం జరిగిన మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయుధం చేత పట్టుకుని ఉద్యమాన్ని నడిపిన నాయకులలో బిఎన్ ఒకరన్నారు. బిన్ పేరు వినగానే రైతాంగ సాయుధ పోరాటాల స్మృతులు ఉప్పెనల ఎగిసిపడతాయన్నారు. నేటి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కరివిరాల కొత్తగూడెంలో భూస్వామ్య కుటుంబంలో పుట్టి ఆయన రైతాంగ ఉద్యమం వైపు ఆకర్షితుడైనరన్నారు. సాయుధ పోరాటం సందర్భంగా 3,000 గ్రామాలలో గ్రామ రాజ్యాలు ఏర్పాటు చేసి పది లక్షల ఎకరాల భూమిని ఎర్రజెండా నాయకత్వంలో పంచినారన్నారు. కమ్యూనిస్టు పార్టీ స్ఫూర్తితో ఎర్రజెండా నీడన గ్రామాలలో గ్రామ రక్ష దళాలు ఏర్పాటు చేసి శత్రువు మూకలను ఎదిరించిన నాయకుడు బిఎన్ అని అన్నారు. 1947 స్వాతంత్రం వచ్చిన తర్వాత నిజాం సైన్యాలతో అటు యూనియన్ సైన్యాలతో తలపడవలసి వచ్చిందన్నారు సాయుధ దళాలను మైదాన ప్రాంతాల నుండి అడవి ప్రాంతాలకు మలిపి గోదావరి పరివాహక ప్రాంతంలో నది రెండు వైపులా సుమారు 200 గ్రామాలలో ఉద్యమాన్ని విస్తరింపజేసిన బిఎన్ అని అన్నారు. మిర్యాలగూడ పార్లమెంటు సభ్యుడిగా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి బీబీనగర్- నడికుడి రైలు మార్గాన్ని ఏర్పాటు చేయించిన ఘనత బీఎన్ కె ఉన్నదన్నారు ప్రజల హక్కులపై సమస్యలపై చట్టసభలలో తన గళాన్ని వినిపించిన గొప్ప నాయకుడు భీమిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. బిఎన్ ఆశయ సాధన కోసం తెలంగాణ ప్రజలంతా ఎర్రజెండా పట్టుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భరత్, లాలునాయక్, మల్లేష్, రవీందర్, మౌనిక, ఉప్పలమ్మ, గురవయ్య, కమలమ్మ, సైదా నాయక్, జ్యోతి, యాదమ్మ, శారద, నాగరాజు పాల్గొన్నారు.




# పాక్ మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం

### గురుద్వారాలపై దాడులకు చెక్

### అబద్ధాల ప్రచారంతో ప్రపంచాన్ని నమ్మించే యత్నం

### విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

భారత్‌లోని ప్రార్థన స్థలాలనుపాకిస్థాన్ లక్ష్యంగా చేసుకుంటోందని విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రధానంగా గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మత విద్వేషాలు రెచ్చగొట్టే యత్నం చేసిందని అన్నారు. అయితే దీనిని భారత్ తిప్పికొట్టిందని అన్నారు. పాక్ తన దుశ్చర్యలను అంగీకరించే బదులు.. భారత్‌పై దుష్ప్రచారం చేస్తోందన్నారు. ఇటువంటి తప్పుడు ప్రచారాల్లో ఆ దేశం ఆరితేరిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌లోని నన్కానా సాహిబ్ గురుద్వారాను భారత్ లక్ష్యంగా చేసుకున్నట్లు తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిందని, ఇది మరో పచ్చి అబద్ధమని ఖండించారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే ఉద్దేశంతో ఈ ఘటనలకు మతపరమైన రంగును పులిమేందుకు దాయాది దేశం యత్నిస్తోందని భారత నగరాలు, పౌర సదుపాయాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్థాన్ గురువారం రాత్రి రెచ్చగొట్టే చర్యలకు దిగింది. బఠిండా సైనిక స్థావరం లక్షియంగా డ్రోన్‌లు దూసుకొచ్చాయి. భారత సాయుధ బలగాలు వాటిని తిప్పికొట్టాయి. ఇందులో భాగంగా పాకిస్థాన్‌లోని నాలుగు గగనతల రక్షణ వ్యవస్థలపై దాడులు చేశాం. ఒక ఏడీ రాడార్ వ్యవస్థను భారత డ్రోన్ ధ్వంసం చేసింది. ఈ దాడులను పాకిస్థాన్ అధికార యంత్రాంగం తిరస్కరించడం.. వారి ద్వంద్వ వైఖరిని తెలియజేస్తుందని అన్నారు. నియంత్రణ రేఖ వెంట పాఠశాలలు, ప్రార్థనా మందిరాలే లక్ష్యంగా పాక్ దాడులు చేస్తోంది. పూంచ్‌లోని ఓ స్కూల్ సమీపంలోని ఇంటిపై దాడి ఘటనలో ఇద్దరు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. కాల్పుల నేపథ్యంలో పాఠశాల సిబ్బంది సహా అనేకమంది స్కూల్ కింద ఉన్న బంకర్లలో తలదాచు కున్నారు. అదృష్టవశాత్తూ ఆ పాఠశాల మూసివేసి ఉండటంతో భారీ ప్రమాదం తప్పింది. దాయాది మరింత దిగజారిందనడానికి ఈ చర్యలే నిదర్శనం అని విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. ప్రస్తుత భద్రత పరిస్థితుల దృష్ట్యా కర్తార్‌పుర్ సాహిబ్ కారిడార్ సేవలను తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు నిలిపివేసినట్లు- విక్రమ్ మిస్రీ తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సమావేశం జరుగుతోందన్న ఆయన.. పాక్‌కు సంబంధించి భారత్ తన అభిప్రాయాలను వ్యక్తం చేస్తుందన్నారు. తదుపరి నిర్ణయం బోర్డు తీసుకుంటుందని చెప్పారు.

# పాక్‌కు గుణపాఠం..ప్రతి భారతీయుడి లక్ష్యం

### మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో యోగి

**లక్నో, అక్షిత ప్రతినిధి :**

పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పడం ప్రతి భారతీయుడి సంకల్పమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తాజాగా లక్నోలో జరిగిన మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన శత్రుదేశంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ – పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. ఇటీవల దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పాల్గొనడం అందరం చూశాం. ఇది వారి సిగ్గులేని చర్యకు నిదర్శనం. దాయాది దేశం (శీషశ) ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పించడం మాత్రమే కాదు దాన్ని పెంచి పోషిస్తోంది. ఈ విషయం ప్రపంచం మొత్తం కళ్లారా చూసింది. ఉగ్రవాదంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న పాక్.. ఇప్పుడు దాని ఉనికి కోసం పోరాడుతోంది. ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన దారుణం అందరినీ కదిలించింది. ఆ అనాగరిక చర్యకు పాల్పడిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ వదలకూడదని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నారు.

# పత్రికా స్వేచ్ఛకు భంగం







## ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసుల దాడులు తగదు

## జర్నలిస్టుల నిరసన ర్యాలీ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసుల దాడులను ఖండిస్తూ మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మిర్యాలగూడ జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే మీడియా పట్ల కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించటం అప్రజా స్వామికమన్నారు. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విజయవాడలోని సాక్షి పత్రిక ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో పోలీసులు తనిఖీలు జరపటం. కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురి చేయటం పత్రిక స్వేచ్ఛపై జరిగిన దాడి అని ఆరోపించారు. పత్రికల్లో వచ్చే వార్తల పట్ల ప్రభుత్వాలు స్పందించాలి సమస్య ఏదైనా ఉంటే సరి చేయాలి అంతేకానీ తమకు వ్యతిరేకంగా కథనాలు రాస్తారా అంటూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్, నామిరెడ్డి నరేందర్రెడ్డి, ఎండి.అస్లాం, ఎండి.అయ్యూబ్, ఖాజా నాజీముద్దీన్, రంగా శ్రీనివాస్, బొంగరాల మట్టయ్య, బాలా జీరావు, భాస్కర్, జంగా లక్ష్మన్ యాదవ్, రామకృష్ణ, పుప్పాల యాదగిరి, రాచకోండ రమేష్, కాతోజు నాగాచారి. రాజారామ్, హరీష్, సునీల్, బంటు శేఖర్, కట్టబాబు, కందుల వెంకటేశ్వర్లు, జేరిపోతుల పార్దసారధి, నాగభూషణం, పేర్ల వెంకన్న, అశోక్, శివ కృష్ణ, మాణిక్యం, దైద రవి, మంద సైదులు, ఎంసీపీఐయూ జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి, సీపీఐఎం నాయకులు అంజాద్, తిరందాసు విష్ణు వున్నారు.

# విశిష్ట సేవారత్న అవార్డు గ్రహీత దామళ్ల సత్యం

### -సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి హైమావతి చేతుల మీదుగా అవార్డు పురస్కారం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**




మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి ఆధ్వర్యంలో సత్తుపల్లిలో హ్యూమన్ రైట్ చైర్మన్ హైమావతి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాగమయి చేతుల మీదుగా తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దామల్ల సత్యనారాయణ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ విశిష్ట సేవా రత్న అవార్డు ప్రకటించినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# దామరచర్లలో విజయశ్రీ జ్యువెల్లర్స్ ను కొల్లగొట్టిన దొంగలు

## సుమారు 27తులాల బంగారు నగలు అపహరణ

**మిర్యాలగూడ, మే 9 అక్షిత ప్రతినిధి :**





నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో దొంగలు రెచ్చిపోయారు.నార్కట్ పల్లి - అద్దంకి స్టేట్ రహదారిపై గ్రామంలోని ప్రధాన కూడలిలో నిత్యం రద్దీగా ఉండే విజయశ్రీ జ్యువెల్లర్స్ లో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు షాపు షట్టర్ ధ్వసం చేసి 27 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్ళినట్లు షాప్ యజమాని కాలే బ్రహ్మయ్య స్థానిక వాడపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై బాధితులు మాట్లాడుతూ గ్రామంలో ఈనెల 11న జాతర మహోత్సవాలు ఉన్నాయి, దీనికి తోడు పెళ్ళిల్ల సీజన్ కావడంతో పెద్ద ఎత్తున నగలు తయారు చేసేందుకు ఆర్డర్స్ వచ్చాయని అన్నారు. ఈ నేపథ్యంలో యధావిధిగా రాత్రి 9:30 గంటల సమయంలో షాపు మూసివేసి ఇంటికి వెళ్లినట్లు తెలిపారు. కాగా గుర్తు తెలియని దుండగులు మొదటగా షాపు వెనుక వైపు ఉన్న వెంటిలేటర్ పగలగొట్టారని కానీ మధ్యలో తలుపు ఉండటంతో అటు నుంచి లోనికి ప్రవేశించటం కష్టంగా భావించి ఇనుప రాడ్ ఉపయోగించి ముందువైపు షట్టర్ ను ఒకవైపు ధ్వంసం చేసి లోనికి ప్రవేశించిన దుండగులు మూడు బాక్స్ లలో ఉన్న 27 తులాల బంగారు నగలను ఎత్తుకెళ్లిపోయినట్లు తెలిపారు. షాప్ లో సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ, దొంగలు తెలివిగా హార్డ్ డిస్క్ ను సైతం అపహరించకపోయినట్లు తెలిపారు. తెల్లవారుజామున మూడున్నర సమయంలో సీసీ కెమెరాల సిగ్నల్ సెల్ కు అందకపోవటంతో అనుమానం వచ్చి షాపు వద్ద పరిశీలించగా దొంగతనం జరిగినట్లు గ్రహించినట్లు తెలిపారు. ఈ విషయంపై వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొన్న రూరల్ సిఐ పిఎన్డి ప్రసాద్, వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డిలు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. విషయాన్ని ఉన్నతాధికారులకు చేరవేయడంతో నల్లగొండ నుండి క్లూస్ టీం వచ్చి ఆదారాలు సేకరించారు. అనంతరం మిర్యాలగూడ డిఎస్పి కె.రాజశేఖర్ రాజు చోరీ జరిగిన విజయశ్రీ జ్యువెలర్స్ ను పరిశీలించారు. సిసి పుటేజీ దొరకుండా హార్డ్ డిస్క్ ఎత్తుకెల్లడంపై ఇది అనుభవజ్ఞులైన పాత నేరస్తుల పనిగా పోలీసులు ప్రాథమిక అంచనా వేస్తున్నారు. ఆధారాల కోసం సమీపంలోని షాపుల సిసి పుటేజీ పరిశీలించి వివరాలు సేకరిస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్ డి ప్రసాద్ తెలిపారు. సంఘటనపై షాప్ యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. దామరచర్ల లో ప్రధాన రహదారిపై రద్దీగా ఉండే బంగారం షాపులోనే దొంగతనం జరగటంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొద్దిరోజుల క్రితం ఇదే రహదారి పక్కనున్న ఏటీఎంను దొంగలు కొల్లగొట్టి దాదాపు 27లక్షలు ఎత్తుకెళ్లిన విషయం గమనార్హం. ఇంతవరకు ఆ కేసు చిక్కుముడి వీడక పోగా తిరిగి భారీ ఎత్తున బంగారం చోరీ చేసి దొంగలు పోలీసులకు సవాలు విసిరినట్లు అయిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.



# కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో శత్రుంజయ హెూమం





**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

ఆపరేషన్ సింధూర్ లో పోరాడుతున్న మన భారత ప్రభుత్వ వివిధ దళాలు కు మద్దతుగా భారత దేశ ప్రజలంతా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న ఈ తరుణంలో దైవభక్తి భగవ ధనుగ్రహం కూడా భారత సైన్యానికి అత్యంత ఆవశ్యము కాబట్టి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాల మేరకు ఈరోజు శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో మహాగణపతి హెూమము నవగ్రహ మన్యు శత్రుంజయ పశుపాత హెూమం నిర్వహించడం జరుగుతుంది. మరియు సైనికులకు మద్దతుగా ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఇది కేవలం యుద్ధం మాత్రమే కాదు ఇది ధర్మం కోసం దేశ గౌరవం కోసం పోరాటం మన ఐక్యత మన దేశభక్తి ప్రపంచానికి తెలియజేయాలి. పాకిస్తాన్ కు భారతదేశం అంటే ఏంటో స్పష్టంగా చెప్పే సమయం వచ్చింది. భారత్ ఏకమైతే ఎంత శక్తివంతమైందో చూపే సమయం ఇది అందుకే మన సైనికులకు భగవంతుని సంపూర్ణమైన అనుగ్రహం కలిగి మరింత శక్తి వ్యక్తులను ప్రసాదించి ఉగ్రముఖలను తుది ముట్టించి భారతదేశం విజయ రథం కావాలని స్వామివారిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహన అధికారి ఎస్ అన్నపూర్ణ, సహాయ కార్యనిర్వహణ అధికారి బుద్ధి శ్రీనివాస్, దేవాలయ స్థానాచార్య పి మల్లయ్య, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ధర్మకర్తలు లింగంపల్లి శ్రీనివాస్, అంజిరెడ్డి, మోహన్ రెడ్డి, పర్యవేక్షకులు, అర్చకులు, సిబ్బంది, ఒగ్గు పూజారుల సంఘం అధ్యక్షులు బుద్ధుల కనకయ్య, ఒగ్గు పూజారులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన ఆదర్శ విద్యార్థులకు బిఎల్ఆర్ ప్రశంస

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్రవారం ఇటీవల విడుదలైన టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ చాటిన దామరచర్ల మండలంలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాల విద్యార్థులను అభినందించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి లో 912 మార్కులు సాధించిన జటావత్ రాజేశ్వరి, బైపిసి ప్రథమ సంవత్సరంలో 430 మార్కులు సాధించిన పోలేపల్లి సౌశీల్యా రాణి, పదవ తరగతిలో 507 మార్కులు సాధించిన జాల విష్ణు, 505 మార్కులు సాధించిన జాల విశాల్ లను ప్రత్యేకంగా అభినందించి శాలువాలతో సత్కరించారు. రాష్ట్ర, జిల్లా స్థాయి మార్కులతో ఇంటర్మీడియట్, పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు



కల్పిస్తుందన్నారు. వాటిని ఉపయోగించుకొని విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులను పర్యవేక్షించి ప్రతిభను వెలికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ధీరావత్ రవితేజ, ఉపాధ్యాయులు భాస్కర్, రాజు, రాము, శ్రీనునాయక్, హుస్సేన్, బాబ్లు, యాదగిరి, కవిత, అనిత, దుర్గ పాల్గొన్నారు.

# పక్కాగా శానిటేషన్ నిర్వహణ...!

**అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్...!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పట్టణాన్ని ఎప్పుడు పరిశుభ్రం గా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం లో వివిధ అంశాల మీద సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... పట్టణాన్ని పరిశుభ్రం గా ఉంచడం లో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. శానిటేషన్ నిర్వహణ లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు ఉండదద్దని, పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించిన పూర్తి అయిన వెరిఫికేషన్ వివరాలను త్వరగా ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు. పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ లేని షాప్ లు ఒక్కటీ కూడ ఉండకూడదని, ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్ లు జారీ చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో గల 154 మంది పారిశుద్ధ కార్మికులకు రెండు జతల యూనిఫామ్ లను,టవల్ లను అదనపు కలెక్టర్ అందించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్వో లు, ఆర్ ఐ, పాల్గొన్నారు.



# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు పొందవచ్చు- హార్టికల్చర్ అధికారి ప్రదీప్తి



**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని గుడిమల్కాపురం గ్రామంలో పతాంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ డివిజన్ హార్టికల్చర్ అధికారి ప్రదీప్తి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేయడం వలన అధిక లాభాలు వస్తాయని తెలిపారు. సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యం మరియు ఎరువుల యాజమాన్యాన్ని, ప్రభుత్వం ద్వారా ఆయిల్ పామ్ తోటలకు అందించే రాయితీలు వివరించారు.ఆయిల్ పామ్ తోటలో అంతర పంటలు వేయడానికి, కలుపు తీయడానికి మరియు ఇతర నిర్వహణ ఖర్చులకు ఎకరానికి రూ.4200 మొదటి నాలుగు సంవత్సరాలు అందచేయడం జరుగుతుంది మరియు రూ.193 ఖర్చు అయ్యే మొక్క కేవలం రూ.20 కే సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తుంది.బిందు సేద్యం పరికరములు సబ్సిడీలో ఎస్సీ/ఎస్టీ రైతులకు 100% సన్న/చిన్న కారు రైతులకు 90% మరియు ఓసి పెద్ద రైతులకు 80% రాయితీ కల్పిస్తుంది.కావున రైతులందరూ ప్రభుత్వ రాయితీలు వినియోగించుకొని ఆయిల్ పామ్ సాగు చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ సాయి, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, సురేష్ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ఐఎన్ టీయుసి వర్కింగ్ ప్రెసిడెంట్ యాకుబ్ పాషా కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లో చేరిక

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం మిట్టపల్లి నందు జరిగిన కేటీఆర్ సభలో ఖమ్మం జిల్లా ఐఎన్ టీయుసి వర్కింగ్ ప్రెసిడెంట్ యాకుబ్ పాషా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో కేటీఆర్ యాకుబ్ పాషాకు బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాషాతో పాటు ట్రాలీ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ స్వామి ఐఎన్ టీయుసి హమాలీ వర్కర్స్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



# జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా రవీందర్ రెడ్డి

## సిద్దిపేట దిశా కమిటీ సభ్యుడిగా నియామకం

దుబ్బాక అక్షిత ప్రతినిధి:

జిల్లా స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పర్యవేక్షణ, సమన్వయం లక్ష్యంగా రూపొందించిన దిశ కమిటీ (జిల్లా అభివృద్ధి సమన్వయం మరియు పర్యవేక్షణ కమిటీ) లో రాయపోల్ మండలానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు భాగన్నగారి రవీందర్ రెడ్డి గా సభ్యునిగా నామినేట్ అవడం ఆయన రాజకీయ జీవితంలో మరొక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ఈ కమిటీలో సభ్యునిగా ఆయన నియామకం, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, జిల్లా పార్లమెంట్ సభ్యుడు శ్రీ రఘునందన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ నెల 16వ తేదీన సిద్దిపేటలో నిర్వహించనున్న దిశ విస్తృత స్థాయి సమావేశానికి ఆయనకు అధికారిక ఆహ్వానం అందగా, తొలిసారి ఆయన ఈ కమిటీ సమావేశానికి హాజరుకానున్నారు.

ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో భాగస్వామిగా మారే అవకాశం లభించినందుకు ఆనందంగా ఉందన్నారు. సామాజిక సేవ భావనతో నా ప్రయాణం ప్రారంభమై, రాజకీయ కార్యకర్తగా గ్రామీణ ప్రజల గొంతుకను అధికార యంత్రాంగానికి వినిపించే పర్యవేక్షణలో భాగమైన ఈ కమిటీకి ఎంపిక కావడం గర్వంగా ఉంది అని తెలిపారు. ఇంకా మాట్లాడుతూ ఎంపీ రఘునందన్ రావు ఉపాధ్యాయుడిగా, జర్నలిస్ట్, న్యాయవాది, శాసనసభ్యుడు, ఇప్పుడు పార్లమెంట్ సభ్యుడిగా ప్రజాసేవలో నిలబడ్డ అత్యంత మేధావి, అటువంటి నేత నేతృత్వంలోని బృందంలో పనిచేయడం నాకు గౌరవంగా భావిస్తున్నాను. నన్ను ఈ స్థానానికి ఎంపిక చేసి నన్ను విశ్వసించిన వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను.



ప్రజల సమస్యలపై సున్నితంగా స్పందించి, అధికారులతో సమన్వయం చేసి సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యతను తీసుకుంటున్నాను అని అన్నారు. జిల్లాలో పట్టణాలు కొంత అభివృద్ధి దిశగా సాగుతున్నా, ఇంకా అనేక గ్రామాలు చాలా వెనుకబడిన పరిస్థితుల్లో ఉన్నాయి. నా శ్రద్ధ అంతా గ్రామీణ ప్రాంతాలపైనే ఉంటుంది. ప్రజల వాణిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఎంపీ సహకారంతో కేంద్ర పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయించే దిశగా పనిచేస్తాను. అభివృద్ధి ఓ పట్టణానికి పరిమితం కాకుండా చివరి గ్రామానికీ చేరేలా చేయడమే నా ధ్యేయం అని స్పష్టం చేశారు. చివరిగా తన రాజకీయ ప్రస్థానంలో ముందుకు నడిపించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, మండల–జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ. నా ప్రయాణం ఒక వ్యక్తిగత ప్రయాణం కాదని, అది సమాజ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని సాగుతున్న సాధన అని భావిస్తున్నాను. నన్ను నమ్మిన ప్రతి ఒక్కరి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తాను అని భావోద్వేగంగా వ్యాఖ్యానించారు.

# కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన ఎంపీ కాంటెస్ట్ స్వతంత్ర అభ్యర్థి షేక్ మహ్మద్ రసూల్

## -200 మంది అనుచరులతో

## 50 కారులతో భారీ ర్యాలీ

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా తల్లాడలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్



ప్రెసిడెంట్ పర్యటించారు. మిట్టపల్లి లో జరిగిన బహిరంగ సభ వేదికపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఖమ్మం ఎంపీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ముస్లిం మైనార్టీ నేత షేక్ మహ్మద్ రసూల్ 200 మంది అనుచరులతో కేటీఆర్ చేతుల మీదుగా గులాబీ కండువా కప్పుకొని బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. అంతకుముందు మహమ్మద్ రసూల్ 200 మంది అనుచరులతో 50 కార్లతో ఖమ్మం నుండి తల్లాడ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ బిఆర్ఎస్ పార్టీలో మహ్మద్ రసూల్ కు సమచితమైన స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహమ్మద్ రసూల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించిన పార్టీ బిఆర్ఎస్ పార్టీయేనని విజన్ గల నాయకుడు కేసీఆర్ మాత్రమే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే అది కేసిఆర్ కేటీఆర్ వల్లనే సాధ్యమని అందుకే బిఆర్ ఎస్ పార్టీలో చేరానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జిల్లా అధ్యక్షులు తాతా మధు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భారత సైనికులకు మద్దతుగా శివాలయంలో ప్రత్యేక పూజలు

చింతలపాలెం అక్షిత ప్రతినిధి

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని ఉమామహేశ్వర ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు గ్రామ ప్రజలు పెద్దల సహకారంతో భారతదేశ సైనికులు మన దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టి విజయమే లక్ష్యంగా పనిచేస్తున్నందుకు వారికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ధైర్యముగా పోరాడుతున్న భారత సైన్యానికి మద్దతుగా, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న దేవాలయాల్లో 6%ూ% మరియు 6%దీ% విభాగాలా లో ప్రత్యేక పూజలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు శివాలయం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నార్ల మహేష్





శర్మ, మోర్తాలు సీతారెడ్డి ,నంది రెడ్డి ఇంద్రారెడ్డి,దొండపాటి వెంకటరెడ్డి, వీరంరెడ్డి నరేందర్ రెడ్డి, గంధం రామచంద్రయ్య, కారంగుల వీరస్వామి, కారంగుల హుస్సేను, శ్రీశైలం పాల్గొన్నారు.

# నిరుపేద వధువుకు పుస్తెమట్టెలు అందజేసిన పాల రామాగౌడ్

దుబ్బాక అక్షిత ప్రతినిధి:

నిరుపేద ప్రజల కష్టసుఖాలలో మానవత్వంతో ఆదుకోవడమే నిజమైన ప్రజాసేవ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల రామా గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి– అర్పిత దంపతుల వివాహ వార్షికోత్సవ సందర్భంగా నిరుపేద నవ వధువుకు మానవత్వంతో పుస్తె మెట్టెలు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. శుక్రవారం రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బందారం మైసవ్వ– సాయిలు దంపతుల కూతురు తేజస్విని వివాహానికి పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ఆడపిల్ల పెళ్లిజేయడం తల్లిదండ్రులకు తలకు మించిన భారంగా మారిందని, అలాంటి పరిస్థితులలో మంతూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బందారం మైసవ్వ– సాయిలు దంపతులు వారి కూతురు తేజస్విని వివాహం చేయడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని ఉద్దేశంతో పుస్తె మెట్టెలు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బందారం మల్లేశం, ఈరమైన యాదగిరి, నర్సింలు, బిక్షపతి, మహేష్ పాల్గొన్నారు.



# వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

## కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

. శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్. ఎన్. డి. పి అండర్ హై సిటీ లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. ఆర్ సి సి బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్ రమణ, డిప్యూటీ సిటీ ప్లానర్ తులసిరామ్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ దీరజ్, ఎఈ యుగేందర్, టీపిఎస్ జీషన్ కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్, సాయి, రమేష్, శశి, హరీష్ స్థానికవాసులు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్నకు మద్దతుగా శేరిలింగంపల్లి బీసీ సంఘం.. అధ్యక్షులు,అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్ బృందం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

:బీసీలకు మద్దతుగా తీన్మార్ మల్లన్న చేస్తున్న పోరాటంకు ఆకర్షితులై శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు, అడ్వకేట్ రమేష్ యాదవ్ బృందంతో మర్యాద పూర్వకంగా కలిసిన బీసీ సంఘము అసోసియేషన్ సభ్యులు, తీన్మార్ మల్లన్న, రాష్ట్ర కో కన్వీనర్ నరసయ్య గౌడ్ తో సమావేశమై చర్చించడం జరిగింది. బీసీల ఉద్యమం ఎలా ముందుకు తీసుకెళ్దామని సమాలోచన చేశాం. శేరిలింగంపల్లిలో ఒక వేయి మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తాము అని తీన్మార్ మల్లన్న నరసయ్య గౌడ్ తో తెలియజేశాము. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ..బీసీలకు మద్దతుగా, అండగా బీసీల రాజ్యం స్థాపించే వరకు నిద్రపోను అని, బీసీ లందరూ ఏకంగా ఐక్యం కావాలని బీసీల బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని, బిసిల ఏకం చేయడానికి ఎంతవరకైనా మేము సిద్ధమని, దామాషా ప్రకారం బీసీలకు న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఆపమని అన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీసీ సంఘం అధ్యక్షులు, అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్ తో పాటు బిసి సంఘం ప్రధాన కార్యదర్శి బి. కృష్ణ, ఉపాధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, కన్వీనర్ మాధవరావు, మైనారిటీ అధ్యక్షులు ఎండి మక్బుల్, మహిళా అధ్యక్షురాలు అనిత, జాయింట్ సెక్రటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం:

## చైర్ పర్సన్ తిరుపతమ్మ సుదీర్



**నడిగూడెం,అక్షిత న్యూస్:**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు విద్యార్థులతల్లిదండ్రులు ,ప్రజలు సహకరించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక కొల్లు పాపయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ఎంతోమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉద్యోగ ఉపాధి రంగాలలో గొప్ప స్థాయిలో ఉన్నారన్నారు. అనుభవమైన ఉపాధ్యాయులతో ఏమైనా వాతావరణం మంచి ఆహారంతో పాటు మంచి బోధన ఉచిత పాఠ్యపుస్తకాలు డ్రస్సులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎంతోమంది దాతలు భావితరాల భవిష్యత్తు కోసం విద్య కోసం భూమిని కేటాయించి అందరికీ విద్య అందే విధంగా చదువుతోనే మానవుడి మనుగడ సాధ్యమవుతుందని సంకల్పంతో భూమి కేటాయించి వారి దాతృత్వం చాటుకున్నారన్నారు ప్రైవేటు కన్నా ప్రభుత్వ పాఠశాల మిన్న అన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు పిల్లలను టీవీలకు సెల్లులకు దూరంగా ఉంచాలని మైనర్ యువకులకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులను కోరారు ఎప్పటికప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ పిల్లలపై ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి సింగ్, ఎంఈఓ ఉపేందర్ రావ్, పంచాయతీ కార్యదర్శి ఎలక ఉమా రాణి ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, ఉపాధ్యాయులు శోభన్ బాబు, మీరాజుద్దీన్ కత్తి వెంకటేశ్వర్లు, మౌలానా, వివిఎల్ఎన్ చారి, వేంకటేశ్వర్లు ఆహోహల్య దేవి. స్థానికులు గుండు పెద్ద లింగరాజు, రియాజ్, ఉపతాల శ్రీను, నాగ రాజు, చారి, గోపాల్, శ్రీకాంత్, విజయ్, దినేష్, వంశీ, శ్రీను, సమద్, లింగయ్య, అర్జున్, పాల్గొన్నారు.

# మత్తుకు మాదకద్రవ్యాలకు యువత బానిస కావద్దు

తిరుమలగిరి / నాగారం, అక్షిత ప్రతినిధి:-
సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు నాగారం మండలం ఈటూరు గ్రామంలో నిర్వహించిన కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు మత్తుకు బానిసలు కవద్దు భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు చేరుకోవాలని అని మాట్లాడినారు అదేవిధంగా సన్న బియ్యం పథకం "భూ భారతి" చట్టం పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా నిషేధం పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాబృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# సిందూర్ ఆర్మీకి అంబటి అంజయ్య సెల్యూట్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్ వద్ద 15 రోజుల క్రితం హిందూ పర్యటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడికి ప్రతీకారంగా భారత్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం పట్ల బీసీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి అంబటి ఆంజయ్య గౌడ్ హర్షం వ్యక్తం చేస్తూ.. ఆర్మీకి సెల్యూట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చేర్యాల మీడియాతో శుక్రవారం మాట్లాడుతూ ఈ ఆపరేషన్లో భారత్ ఎయిర్ ఫోర్స్ మంగళవారం అర్థరాత్రి పాకిస్థాన్ లోని నాలుగు, పీఓకేలోని ఐదు ఉగ్ర వాద స్థావరాలపై మెరుపుదాడులు జరిపిందని, ఈ దాడుల్లో టెర్రరిస్టుల ఆధారాలే కాదు, మౌలిక సదుపాయాలు కూడా ధ్వంసమయ్యాయి. లష్కరే తోయిబా సహా ఇతర ఉగ్రవాద సంస్థల నేతలు, టెర్రరిస్టులు భారీగా హతమయ్యారు.



సామాన్య ప్రజలకు ఏ మాత్రం హాని కలగకుండా. లక్ష్యాన్ని ఖచ్చితంగా ఛేదించడం అభినందనీయమని అంజయ్య గౌడ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదులకు గట్టి బుద్ధి చెప్పిందని, ఇలాంటి చర్యలు దేశ భద్రతకు మేలుచేస్తాయని అన్నారు. పాకిస్తాన్ ఇప్పటికైనా టెర్రరిస్టులను పెంచిపోషించే ధోరణిని విడనాడాలన్నారు.

# ధాన్యం మిల్లులకి కాంటాలు కాగానే తరలించాలి





## జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం త్వరగా మిల్లులకు తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పేర్కొన్నారు.శుక్రవారం సూర్యాపేట మండలంలోని రాయినిగూడెం 2,టేకుమట్ల2 మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సందర్శించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు రాయినిగూడెం 2 నుండి 4743.20 క్వింటాల ధాన్యం, టేకుమట్ల 2 కొనుగోలు కేంద్రం నుండి 6948.8 క్వింటాలు ధాన్యం తరలించడం జరిగిందని తెలిపారు.రైతులు తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకోనిరావాలని తేమ శాతం 17రాగానే సీరియల్ ప్రకారం కాంట వేసి మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు.గాలి దుమ్ము, ఆకాల వర్షాలుపడుతున్నందున వడ్లు తడవకుండా టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రల ఇన్చార్జిలు గౌతమి,ఫణిమా, సరిత తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పరిష్కరించుకోవాలి

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవెన్యూ సదస్సుల నిర్వహణకు పైలట్ ప్రాజెక్టుగా వర్ధన్నపేట మండలం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో భూ భారతిలో భూ సమస్యలపై రైతులు అందించిన దరఖాస్తులను ,రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం చెన్నారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుని ఎంపికకు క్షేత్ర స్థాయిలో స్థితిగతులను పరిశీలించి నిబంధనల మేరకు అత్యంత నిరుపేదను పారదర్శకంగా ఎంపిక చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ విజయ్ సాగర్, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యం

-మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

-రేవంత్ రెడ్డి లాంటి దివాళాకోరు మాటలు మాట్లాడే సిఎం ను చరిత్రలో చూడలేదు

-డీసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహ ఆవిష్కరణకు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి శూన్యమని మాజీ మంత్రి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో స్వర్గీయ డిసీఎంఎస్ మాజీ చైర్మన్ రాయల శేషగిరిరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ సందర్భంగా మిట్టపల్లిలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీ.శే రాయల శేషగిరిరావు విగ్రహ ఆవిష్కరణకు నన్ను ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు జరగడం లేదు.17 నెలల్లో జిల్లాకు ఏం జరిగిందో ప్రజలు ఆలోచన చేయాలి.కేసీఆర్ ప్రజల కోసం సీతారామా ప్రాజెక్ట్ తెస్తే ఆ నీళ్ళు నెత్తిన జల్లుకునారు కానీ ప్రజలకు ఏమి చేయలేదు.ఉప ముఖ్యమంత్రి భట్టి అఫిడవిట్ నోట్‌లు అబద్ధపు హామీలు అన్ని ఇచ్చాడు.తప్పకుండా ఇచ్చిన హామీని 100 రోజుల్లో చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు.కేసీఆర్ కిట్ అనే పథకం అద్భుతమైన పథకం.కాంగ్రెస్ వచ్చాక ఆ పథకం ఎత్తేశారు.రైతుబంధు గురించి ఆనాడు రెండు పంటలకు ఇస్తావా? అని అడిగిన రేవంత్ నేడు ఒక్క పంటకి కూడా ఇవ్వడం లేదు.రైతు రుణమాఫీ లేదు, షాది ముబారక్ లేదు.వాళ్ళు చెప్పిన ఏ హామీ అయినా నెరవేర్చరా?.మార్పు బాగుందా? మార్పు కావాలని జిల్లా మొత్తం కాంగ్రెస్‌కి ఓటేశారు.కాంగ్రెస్‌ను నమ్మి మంచి మంచి నాయకులను ఓడగొట్టారు.10 ఏళ్ల పాలన చేసిన కేసీఆర్‌ను కాదని కాంగ్రెస్ విసిరిన ఆనందమైన వలలో చిక్కుకున్నారు.6 గ్యారెంటీలు కాకుండా 420 హామీలు ఇచ్చారు.నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూసా.ఎవరూ కూడా రేవంత్ రెడ్డి లాంటి దివాళాకోరు మాటలు మాట్లాడలేదు.ఢిల్లీకి పోతే దొంగలాగా చూస్తున్నారంటున్నా రేవంత్ దొంగను దొంగాలగే చూస్తారు కదా అన్నారు.ఢిల్లీలో అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు. అపాయింట్మెంట్ ఇస్తే చెప్పులు ఎత్తుకుపోతాడని అంటున్నారు.జూన్, జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు పెడతారని తెలుస్తుంది.ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ప్రజల్లో ఉండాలి.ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా ఏంటో చాటాలి.ఢిల్లీ పార్టీలను నమ్మొద్దు అని కేసీఆర్ చిలక్కి చెప్పినట్టు చెప్పారు.ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా మీకోసం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే.రాబోయే రోజుల్లో మన ఇంటి పార్టీ మన తెలంగాణ పార్టీని ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాత మధు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కందాల ఉపేందర్ రెడ్డి రాయల శేషగిరి తనయులు తదితరులు పాల్గొన్నారు.



# నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ అధ్యాపకులు ఇంటింటి ప్రచారం



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటర్లో నడిగూడెం కేఎల్ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలని కోరుతూ అధ్యాపకులు శుక్రవారం పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు కళాశాలలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత సౌకర్యాలు ఈ ఏడాది ఇంటర్లో కళాశాల విద్యార్థులు సాధించిన ఫలితాలతో కూడిన కరపత్రాలను విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అందజేస్తూ ప్రభుత్వం కల్పించిన ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రచారం నిర్వహిస్తున్నారు.నడిగూడెం బృందావనపురం,తెల్లబల్లి, మునగాల,కలకోవ, జగన్నాధపురం గ్రామాల్లో ప్రచార నిర్వహించారు.కార్యక్రమంలో అధ్యాపకులు జాన్ పాషా,శ్రీధర్,కృష్ణ,మహేష్,నాగరాజు,ఈశ్వర్,ఉపేందర్, వీరన్న , మధర్ ,నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# నూతనజోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ హేమంత్ భోర?డే ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్. శుక్రవారం రోజు డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని సీసీ రోడ్లు,నాలా అభివృద్ధి చేయాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ గారిని కలిసి వినతి పత్రాన్ని అందించారు,అనంతరం డివిజన్ పరిధిలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్ పరిధిలోని కాలనీ,బస్తి అభివృద్ధికి కృషి చేస్తామని,తమ దృష్టికి వచ్చే ప్రతి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు జగదీశ్వర్ గౌడ్..

# ఉపనయన కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ లో ఉపనయన శుభ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేశ్, యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు శుక్రవారం రోజు కుకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ , యలమంచి ఉదయ్ కిరణ్ మరియు బృందం, మియాపూర్‌లోని ఎస్.ఆర్. ఎస్టేట్స్‌లో నిర్వహించిన శరత్ బాబు, హరీష ల కుమారుడు సాయి అనుశిత్ యొక్క ఉపనయన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ తో పాటు గా పెద్దలు సాయి అనుశిత్ ని ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో శరత్ బాబు కుటుంబ సభ్యులతో పాటు పలువురు పుర ప్రముఖులు, మియాపూర్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు అల్పాహారం

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

పి యం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ నేరేడుచర్లలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల కోసం నిమ్మల పాండురంగారావు ఆర్థిక సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహార కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ.. "విద్యార్థులు శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, ఆటల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేసుకోవాలి""వేసవి శిక్షణ శిబిరం విద్యార్థులకు శారీరకంగా, మానసికంగా వికాసం పొందే అరుదైన అవకాశాన్ని కల్పిస్తోంది. అన్నారు. కార్యక్రమంలో జోన్ చైర్ పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ చైర్ పర్సన్ బట్టు మధు సత్యనారాయణ రెడ్డి, క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, లయన్స్ క్లబ్ సభ్యులు బసవ కోటేశ్వరరావు,వెంకట రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు శ్రీను, కీత కనకయ్య, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి, బాలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ అల్పాహార కార్యక్రమం విద్యార్థుల్లో ఉత్సాహం నింపడంతోపాటు, సమాజ సేవ పట్ల లయన్స్ క్లబ్ యొక్క నిబద్ధతను ప్రతిబింబించింది.

# అర్హులైన జర్నలిస్టులందరికి ఇందిరమ్మ ఇండ్లు

## ఈ నెల చివరిలోగా ప్రెస్ అకాడెమీ భవనం ప్రారంభిస్తాం

## రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి

## శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని తెలిపారు.వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలసరి పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాడు నాంపల్లి లోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. మంచిని మంచిగా, నిజాన్ని నిర్భయంగా సమాజనికి తెలియజేసే దాంట్లో ఎంతో మంది జర్నలిస్టులు ఆణిముత్యాలుగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. జర్నలిస్టు వృత్తిని నమ్ముకుని తన జీవితం మొత్తం ఆ వృత్తికే అంకితం అయినవాళ్ళు ఎంతోమంది ఉన్నారని అన్నారు. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనాన్ని చిన్న చిన్న మరమత్తులు పూర్తి చేసుకుని ఈ నెల చివరిలోగా ప్రారంభిస్తామని తెలిపారు.విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను ఫీక్సడ్ డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమి ఖర్చు పెడుతుందని. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు చెందిన 597 మందికి రూ.1,00,000/-తో పాటు అయిదు సంవత్సరాల వరకు, నెలకు రూ.3000/- ల చొప్పున పెన్షన్, వారి పిల్లలకు ట్యూషన్ ఫీజుల క్రింద 1 నుండి 10వ తరగతి వరకు చదివే పిల్లలకు నెలకు 1,000/-ల చొప్పున గరిష్టంగా ఇద్దరికి అందించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఈ ఖాతాలో మొత్తం రూ.8,98,39,000/-లు ఆర్థిక సహాయం అందించండం జరిగిందన్నారు.ఖమ్మం పార్లమెంట్ సభ్యులు శ్రీ రామసహాయం రఘురామ రెడ్డి మాట్లాడుతూ ఈ సమాజంలో జర్నలిస్టు వృత్తి అత్యంత కీలకమైనదని తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్నారని గడిచిన రెండు రోజులుగా రెండు దేశాల మధ్య ఏం జరుగుతుందో అన్న ఆతృతతో ఎదురుచూస్తున్న ప్రజలకు తమ ప్రాణాలను లెక్క చేయకుండా సమాచారాన్ని ప్రజలకు చేరవేస్తున్నారని కొనియాడారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి పాల్గొన్నారు.







